జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :133 | పేజీలు 8 | వెల : 5 | నవంబర్ 02 శనివారం 2024

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్లాక్ & వైట్ పేజి |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



## ఉచిత బస్సు ప్రయాణంపై కీలక ప్రకటన

సంక్రాంతి లోపల మహిళలకు బస్సులో ఫ్రీ ప్రయాణం

2లో..



## ఎన్ఆర్ఐలకు అర్థం చెప్పిన మంత్రి లోకేశ్

లక్షలు పెట్టుకొని ఎన్నికలకు అభినందనీయం

2లో..



## ఒక్క అంగుళం భూమిని వదులుకోం

సైనిక దళాన్ని బలోపేతం చేస్తున్నాం

అత్యాధునిక సైనిక జబితాలో చేర్చుతున్నా : ప్రధాని మోదీ

2లో..

# ఉచితంగా ఇసుక ఇస్తున్న ఎన్డీయే ప్రభుత్వం



**శ్రీకాకుళం:** ఉచితంగా ఇసుక ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం అని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. ఇసుక విషయంలో అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్టు కింద అరెస్టు చేస్తామని కూడా హెచ్చరించారు.. మా హయాంలో నాసిరకం మద్యం ఉండదు. బెల్టు షాపులు ఉండవు. బెల్టు షాపులు పెడితే బెల్టు తీస్తానని కూడా హెచ్చరించారు. కనీవినీ ఎరుగని విజయాన్ని అందించిన ప్రజల కోసం అనునిత్యం కష్టడతాం అని అన్నారు. మహిళలు అన్ని వేళలా ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దీపం 2.0లో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈదుపురంలో ఏర్పాటు చేసిన ప్రజావేదికలో సీఎం మాట్లాడారు. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలని చెప్పిన విషయం నాకు గుర్తుంది. గ్యాస్ సిలిండర్‌కు మీరు కట్టిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ అయ్యేలా చూస్తాం. సిలిండర్‌కు డబ్బు కట్టే పనిలేకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. కట్టెల పొయ్యితో మహిళలు పడిన బాధలు నాకు తెలుసు. దీపం పథకం కింద సిలిండర్ ఇచ్చి మహిళల కష్టాలు తీర్చా. డ్వాక్రా సంఘాలకు మళ్లీ పూర్వ వైభవం తెస్తాం. మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మారుస్తాం అని అన్నారు.

64లక్షల మందికి పింఛను ఇస్తున్న ప్రభుత్వం మనదేనని గుర్తు చేశారు అన్ని రాష్ట్రాల కంటే మనమే ఎక్కువ పింఛను ఇస్తున్నాం అని అన్నారు. ఆర్థిక సమస్యలు ఉన్నా పథకాలు అమలు చేస్తున్నాం. ప్రభుత్వం వద్ద డబ్బు లేదు.. ప్రజలకు అండగా ఉండాలనే మనసుంది. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు అండగా ఉన్నాం. పింఛను మొత్తాన్ని 3 నెలలకు ఒకసారి కూడా తీసుకోవచ్చన్నారు. పింఛను ఎవరు ఆపినా నిలదీయండి.. అది మీ హక్కు. పింఛను డబ్బును ఇంటి వద్దే గౌరవంగా ఇవ్వాలని ఆదేశించామని అన్నారు. ఇకపోతే అమరావతిని మళ్లీ పట్టాలపైకి ఎక్కించామని అన్నారు. అమరావతిని మళ్లీ గాడిలో పెట్టాం. కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించింది. విశాఖను ఆర్థిక రాజధాని చేస్తామన్న హామీని నిలబెట్టుకుంటామని చెప్పారు. పోలవరం కోసం రూ.990 కోట్లతో కొంత్త డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తున్నాం. ఫేజ్-1 కింద కేంద్రం రూ.12,500 కోట్లు ఇచ్చిందని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో తెలుగు తమ్ముళ్లు, జనసైనికులు రాజీలేని పోరాటం చేశారు. వైకాపా నేతలు ప్రజాస్వామ్య హద్దులు దాటి ఇబ్బంది పెట్టారు. బాధ్యతగల ప్రజాప్రతినిధిని.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టను, రాజకీయ కక్షసాధింపులకు పోను. నాయకుడు అంటే ప్రజల మనస్సుల్లో అభిమానం ఉండాలి. సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తిని నేను అని బాబు వివరించారు. విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేస్తున్నాం. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడతామని హామీ ఇచ్చాం. ఇప్పటికే రెండు.. మూడు సమావేశాలు జరిగాయి. కేంద్రం డబ్బులు కూడా ఇచ్చింది.

నాసిరకం మద్యం అమ్మితే చర్యలు తప్పవు

మహిళలకు ఉచిత దీపంతో మేలు చేయాలన్న సంకల్పం

డబ్బులు కట్టకుండానే సిలిండర్ ఇచ్చేలా ఆలోచన చేస్తున్నాం

అమరావతిని పట్టాలకు ఎక్కించాం..విశాఖను ఆర్థిక రాజధాని చేస్తాం

ఉచిత దీపం పతకం ప్రారంభించిన సిఎం చంద్రబాబు



2లో..

## మాది మంచి ప్రభుత్వమే.. కానీ మెతక కాదు

ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే ఊరుకునేది లేదు

శాంతిభద్రతల విషయంలో రాజీపడేది లేదు

వైకాపా తీరును సహించే ప్రసక్తి లేదు

షర్మిల రక్షణ కోరితే తప్పకుండా అండగా ఉంటాం

ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ పోతాం

ఏలూరు జిల్లాలో ఉచిత దీపం పథకం ప్రారంభించిన పవన్ కళ్యాణ్

## త్వరలోనే సిఎం రేవంత్ రెడ్డి ఔట్

తెలంగాణకు కొత్త సిఎం రాబోతున్నాడు

బిజెఎల్పీ నేత ఏలేటి సంచలన వ్యాఖ్య

2లో..





## అనలాగ్ స్పేస్ మిషన్‌ను ప్రారంభించిన ఇస్రో

ఇస్రో ప్రారంభించిన తొలి భారీ అనలాగ్ మిషన్ ఇదే

బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు సన్నాహాలు

2లో..

## ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత



2లో..

రైతులను నట్టేట ముంచి ..డైవర్షన్ పాలిటిక్స్

వ్యతిరేతను ప్రజల్లోకి తీసుకుని వెళ్లే ఆలోచన

అవసరమైతే పాదయాత్ర చేస్తామన్న కెటిఆర్



2లో..

## కాంగ్రెస్ కమిషన్‌లా బిసి కమిషన్

కమిషన్ విచారణకు హాజరైనా సమయమివ్వలేదు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శలు

# తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

**తిరుమల :** ఏడుకొండలస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టీబీసీ గెస్ట్‌హౌస్ వరకు భక్తులు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 63,987 మంది భక్తులు దర్శించుకోగా 20,902 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు మొక్కుల ద్వారా సమర్పించుకున్న కానుకల ద్వారా శ్రీవారికి రూ. 2.66 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.



## మహారాష్ట్రలో ఎలాంటి గ్యారంటీలను అమలు చేయడం లేదు

### గ్యారంటీల అమలుతో రాష్ట్రం దివాలే

### మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక ప్రకటన చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు, ఏడు అంటూ ఎలాంటి గ్యారంటీలూ ప్రకటించడం లేదని స్పష్టం చేశారు. బడ్జెట్ ఆధారంగా హామీలు ప్రకటించాలని.. లేదంటే రాష్ట్రం దివాలా పరిస్థితికి చేరుతుందని వ్యాఖ్యానించారు. విలేకరులతో ఖర్గే మాట్లాడుతూ.. 'త్వరలో జరగబోయే మహారాష్ట్ర ఎన్నికల్లో 5, 6, 10, 20 ఇలా ఏ ఒక్క హామీలను ప్రకటించడం లేదు. బడ్జెట్ ఆధారంగా హామీలు ప్రకటించాలి. లేదంటే రాష్ట్రం దివాలా పరిస్థితికి చేరుతుంది. ప్రణాళికా రహిత విధానం ఆర్థిక ఇబ్బందులకు దారి తీస్తుంది. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే.. భవిష్యత్తు



తరాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. రోడ్లు వేసేందుకు కూడా డబ్బు లేకపోతే.. ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారు. ప్రభుత్వం విఫలమైతే భవిష్యత్తు తరానికి చెడ్డపేరు తప్ప మరొకటి మిగలదు' అంటూ ఎన్నికల హామీలపై ఖర్గే వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు పలు హామీలను ఇస్తున్న విషయం తెలిసిందే. కర్ణాటకలో ఐదు గ్యారంటీలతో, తెలంగాణలో ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చింది. అయితే, గ్యారెంటీల పేరుతో ఆకర్షించి ఓట్లు వేయించుకున్న ఆ పార్టీ ఇప్పుడు ఉచిత పథకాలను అమలు చేయలేక చేతులెత్తేస్తున్నది. కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన నెల రోజులకే ఆడంబరంగా ప్రారంభించిన ఉచిత బస్సు పథకానికి ఏడాదిన్నరకే మంగళం పాడేందుకు సిద్ధమైంది. ఈ పథకాన్ని నిలిపేసేందుకు ఇప్పటికే కసరత్తు మొదలు పెట్టినట్లు సమాచారం. తెలంగాణలో సైతం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో హస్తం పార్టీ విఫలమవుతోందని విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ఈ పరిణామాల దృష్ట్యా రాబోయే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఈ హామీలపై కాంగ్రెస్ పార్టీ వెనకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది.

ఉదయం

## ఉచిత బస్సు ప్రయాణంపై కీలక ప్రకటన

**నంద్యాల:** ఏపీలో మహిళలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఉచిత బస్సు ప్రయాణంపై రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. దీపం పథకం మొదలుకానున్న నేపథ్యంలో మరో పథకంపై మంత్రి గుడ్ న్యూస్ చెప్పారు. సంక్రాంతి లోపల ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణం చేయవచ్చని వెల్లడించారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఇప్పటికే పెంచిన పింఛన్లను పంపిణీ చేస్తున్నామని.. ఇక దీపం పథకాన్ని మొదలు పెడుతున్నామని తెలిపారు. అలాగే సంక్రాంతి లోపల ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణం చేసే చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఉద్యోగాలు కల్పించేందుకు ఎన్నో పరిశ్రమలు తీసుకొస్తున్నామన్నారు. తల్లికి చెల్లికి న్యాయం చేయలేని జగన్.. చంద్రబాబు ప్రభుత్వంపై మాట్లాడే అర్హత లేదన్నారు. ప్రతిపక్ష హోదా కూడా లేని జగన్ ఎన్ని మాటలు చెప్పినా జనం నమ్మరన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా ప్రభుత్వానికి ప్రజల మద్దతు సంపూర్ణంగా ఉందని తెలిపారు. ప్రతిపక్ష హోదా కూడా దక్కని జగన్ ఏవేవో ఊహించుకొని మాట్లాడుతున్నారన్నారు. రెండు రోజులు ఏపీలో.. ఆరు రోజులు బెంగళూరు ప్యాలెస్‌లో ఉండే జగన్‌కు ప్రజల గురించి ఏం తెలుసు అంటూ మంత్రి బీసీ జానార్ధన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎన్‌ఆర్‌ఐలకు అర్థం చెప్పిన మంత్రి లోకేశ్

న్యూఢిల్లీ : ఇటీవల జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రెండు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి టిక్కెట్ కొనుక్కొని వచ్చి మరీ ఓటేశారని అభినందించారు. కొందరు ఏడాదిపాటు ఏపీలోనే ఉండి సేవలందించారని మెచ్చుకున్నారు. ఎన్నికల్లో 175కి 175 అన్నవారి ముఖాలు మాడిమసైపోయాయని, ఈ గెలుపు ప్రపంచంలో ఉన్న తెలువారందరిది అని లోకేశ్ అన్నారు. ఈ మేరకు అమెరికాలో గురువారం మాట్లాడారు. ఎన్నారైలు అంటే ఎంతో నమ్మకమైన భారతీయులు అని మంత్రి నారా లోకేశ్ కొత్త అర్థం చెప్పారు. “అందరూ మిమ్మల్ని ఎన్‌ఆర్‌ఐలు అని అంటారు. కానీ నేను మాత్రం ఎప్పుడూ మిమ్మల్ని ఎంఆర్‌ఐలు అనే అనుకుంటా. కానీ ఎంఆర్‌ఐ అంటే మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. మీ జోష్, ఎనర్జీ చూస్తుంటే నేను అట్లాంటాలో ఉన్నానా?. అమలాపురంలో ఉన్నానా? అనే డౌట్ వస్తోంది. మీరు దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రేమిస్తారు. అమెరికాలో ఉన్నా మీ మనసంతా రాష్ట్రం వైపే ఉంటుంది. రాష్ట్రం బాగుండాలి, అభివృద్ధి చెందాలి అని కోరుకుంటారు. అందుకే మీరు మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. సంపాదించిన రూపాయిలో 10 పైసలు సొంతగడ్డకు ఖర్చు పెడుతున్నారు” అని కొనియాడారు. అట్లాంటా సమీపంలోని కుమ్మింగ్‌లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి నారా లోకేశ్ ఆవిష్కరించాను. ఈ సందర్భంగా హెలికాప్టర్ పైనుంచి మంత్రి మీద పూలవర్షం కురిపించి ఎన్‌ఆర్‌ఐ టీడీపీ కార్యకర్తలు అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో లోకేశ్ మాట్లాడుతూ.. “ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ ఆశయ సాధనకు తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోంది. గత ప్రభుత్వంలో చేయని తప్పునకు బాబుగారిని జైలులో బంధించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారంతా ఎన్‌ఆర్‌ఐలతో సహా రోడ్డెక్కి ఆందోళనలు చేశారు. ఆ సమయంలో మీరు ఇచ్చిన మద్దతు మాకు కొండంత బలాన్నిచ్చింది” అని నారా లోకేశ్ పేర్కొన్నారు.

రెడ్‌బుక్‌లో రెండో అధ్యాయం మొదలు...

ఇక వారం రోజుల అమెరికా పర్యటనలో రాష్ట్రాన్ని ప్రమోట్ చెయ్యడానికి అవిశ్రాంతంగా ఇన్వెస్టర్స్‌ని కలిశానని లోకేశ్ చెప్పారు. “నిర్విరామంగా ఇన్వెస్టర్లతో సంప్రదింపులు జరిపాను. కానీ ఈ రోజు మిమ్మల్ని చూసిన తరువాత నాకు కిక్ వచ్చింది. ఎన్‌ఆర్‌ఐలు కూడా సైకో జగన్ బాధితులే. రెడ్ బుక్‌లో ఒక చాప్టర్ అయిపోయింది. రెండోది ఓపెన్ అయింది. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సహకారంతో త్వరలో మూడో చాప్టర్ తెరవబోతున్నా. అతి పెద్ద వ్యవస్థలో కొన్ని పొరపాట్లు జరుగుతుంటాయి. మా దృష్టికి తెస్తే సరిచేసుకుంటాం. మీకు ఉన్న సమస్యలు కొన్ని నా దృష్టికి తీసుకొచ్చారు. వాటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తా. తెలుగువారు ప్రపంచాన్ని శాసించేస్థాయికి ఎదగాలన్నది బాబుగారి ఆశయం. ఎన్‌ఆర్‌ఐలు ఏపీలో పెట్టుబడి పెట్టండి, మీకు అండగా నిలిచే బాధ్యత నాది. అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళ్తాం” అని మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు.

## ఒక్క అంగుళం భూమిని వదులుకోం

న్యూఢిల్లీ: భారత్–చైనా సరిహద్దులో బలగాల ఉపసంహరణ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతమున్న కేంద్ర ప్రభుత్వం దేశానికి సంబంధించిన ఒక్క అంగుళం భూమి విషయంలో కూడా రాజీపడబోమని ఆయన వ్యాఖ్యానించారు. “21వ శతాబ్దపు అవసరాలను దృష్టిలో ఉంచుకుని మనం మన సైన్యాలను, మన భద్రతా దళాలను ఆధునిక వనరులతో బలోపేతం చేసుకుంటున్నాం. ప్రపంచంలో అత్యాధునిక సైన్యాల జాబితాలో చేర్చుతున్నాం. ఈ ప్రయత్నాలకు ఆధారం రక్షణ రంగంలో స్వావలంబన” అని నరేంద్ర మోదీ అన్నారు. గుజరాత్‌లోని కచ్‌లో ఉన్న సర్ క్రీక్ ప్రాంతంలోని లక్కీ నాలా వద్ద బీఎస్ఎఫ్, ఆర్మీ, నేవీ, వైమానిక దళ సిబ్బందితో ఇవాళ (గురువారం) ఆయన దీపావళిని జరుపుకున్నారు. “నేడు అభివృద్ధి చెందిన దేశంగా అవతరించడమే లక్ష్యంగా వేగంగా ముందుకు సాగుతున్న వేళ మీరందరూ (సైనికులు) ఈ కలల రక్షకులు” అని మోదీ అన్నారు. కాగా తూర్పు లడఖ్ దగ్గర చైనా–భారత్ బలగాల ఉపసంహరణ ప్రక్రియ దాదాపు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా సరిహద్దు పర్యాటకం జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని, దీని గురించి పెద్దగా చర్చించలేదని మోదీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పటిలాగానే ఈ సంవత్సరం కూడా దీపావళి పండగను సైనికుల మధ్య జరుపుకున్నారు. ఇందుకోసం ఆయన ఈ రోజు (గురువారం) గుజరాత్‌లోని కచ్‌లో సర్ క్రీక్‌లోని లక్కీ నాలా వద్ద బీఎస్ఎఫ్, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ సిబ్బందిని కలిశారు. ఆర్మీ యూనిఫాం ధరించి సైనికులతో గడిపారు. అక్కడున్న సైనికులకు ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సైనికులకు స్వీట్లు పంచిపెట్టారు.

## అనలాగ్ స్పేస్ మిషన్‌ను ప్రారంభించిన ఇస్రో

**న్యూఢిల్లీ :** భారత అంతరిక్ష సంస్థ ఇస్రో తొలి అనలాగ్ స్పేస్ మిషన్‌ను లద్దాఖ్ లేహ్‌లో ప్రారంభించింది. హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్, ఆకా స్పేస్ స్టూడియో, లడఖ్ విశ్వవిద్యాలయం, ఐఐటీ బాంబే, లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సహకారంతో ఈ మిషన్ చేపట్టింది. మిషన్‌లో భాగంగా ఇస్రో లేహ్‌లో ఓ స్పేస్‌ను సృష్టిస్తుంది. ఇందులో మరో గ్రహంలో పరిస్థితులు ఎలా ఉంటాయో అలాగే ఉంటాయి. దాంతో భూమికి దూరంగా ఉన్న ప్రదేశాల్లోని బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు ఇస్రో సన్నాహాలు చేయనున్నది. ఇస్రో లేహ్‌లో ప్రారంభించిన తొలి భారీ అనలాగ్ మిషన్ మిషన్ ఇదే. అంతరిక్షం, ఏదైనా ఖగోళ వస్తువు తరహాలో వాతావరణం, పర్యావరణాన్ని పోలి ఉంటుంది. నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా శాస్త్రవేత్తలు తీర్చిదిద్దుతుంటారు. అందులో వ్యోమగాములకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. రాబోయే రోజుల్లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్లు చేపట్టనున్న విషయం తెలిసిందే. ఇందులో కీలకమైన మిషన్ గగన్‌యాన్. ఇందులో మిషన్‌లో తొలిసారిగా అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపబోతున్నది. ఈ పరిస్థితుల్లో అనలాగ్ మిషన్ కీలకంగా మారనున్నది. రాబోయే కాలంలో వ్యోమగాములకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. లద్దాఖ్‌లోని వాతావరణ పరిస్థితులు కొంత వరకు చంద్రుడు, మార్స్ పరిస్థితులను పోలి ఉంటాయి. చల్లని, పొడి వాతావరణం, ఎక్కువ ఎత్తు ఉండడంతో ఇక్కడి నుంచి దీర్ఘకాలిక అంతరిక్ష మిషన్ల కోసం సన్నాహాలకు ఉపయుక్తంగా ఉండనున్నది. అనలాగ్ మిషన్‌లో పాల్గొనేవారంతా ఇతర గ్రహాలు, స్పేస్‌షిప్‌ల్లో ఉండే పరిస్థితులు అనుభవిస్తారు. భవిష్యత్‌లో ఇక్కడే అంతరిక్ష యాత్రకు సిద్ధం కానున్నారు. నిర్వహణ, మానసిక స్థితిని సైతం శాస్త్రవేత్తలు పర్యవేక్షించనున్నారు.

కాంగ్రెస్ కమిషన్‌లా బిసి కమిషన్

## కమిషన్ విచారణకు హాజరైనా సమయమివ్వలేదు




కరీంనగర్: బీసీ కమిషన్ పనితీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బీసీ కమిషన్ కాంగ్రెస్ కమిషన్‌లా తయారైందని ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కమిషన్‌ను కోరాం. భారాస తప్ప ఇతర పార్టీల నుంచి ఎవరూ రాలేదు. కాంగ్రెస్, భాజపా నేతలు ఎందుకు రాలేదు? కొత్త కమిషన్ వేయాలని కోర్టు చెప్పిన తర్వాత అభిప్రాయ సేకరణ ఎందుకని కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం శుక్రవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన బహిరంగ విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమిషన్ మీద ఉన్న గౌరవంతో ఇక్కడికి వస్తే మాట్లాడేందుకు సమయం కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ నుంచి ఒక్కరు కూడా కమిషన్ ముందుకు రాలేదని, కమిషన్ మీద కాంగ్రెస్‌కు నమ్మకం లేదు కాబట్టే ఎవరు రాలేదని ఎద్దేవా చేశారు. డెడికేటెడ్ కమిషన్‌తోనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా ప్రభుత్వం నడుచుకోవాల్నారు. కాగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాల ప్రతినిధులు ప్రజలు అభిప్రాయాలు చెప్పేందుకు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ విచారణ కొనసాగనున్నది. వచ్చే నెల 13 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో బీసీ కమిషన్ బహిరంగ విచారణ చేపట్టనున్నది. కాంగ్రెస్ నుంచి ఒక్కరు కూడా కరీంనగర్‌లో బీసీ కమిషన్ బహిరంగ విచారణకు రాలేదని భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శించారు. బహిరంగ విచారణలో ఆయనతో పాటు భారాస నేతలు నిరసన తెలిపారు. కమిషన్ మీద కాంగ్రెస్ నేతలకు నమ్మకం లేనందునే ఎవరూ రాలేదన్నారు. 'బీసీ కమిషన్‌కు విలువ లేదని హైకోర్టు చెప్పింది.

# ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత



**హైదరాబాద్:** ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉందని, రాజకీయంగా తమకు అనుకూలంగా ఉందిన విపక్ష బిఆర్ఎస్ భావిస్తోంది. దీనిని తమకు అనుకూలంగా మలచుకునేందుకు ప్రజల్లోకి చొచ్చుకు వెళ్లాలని నిర్ణయించింది. ప్రభుత్వ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా కెటిఆర్ పాదయాత్ర ఆలోచన చేస్తున్నారు. అలాగే కార్యకర్తల ఆకాంక్షల మేరకు భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని కేటీఆర్ అన్నారు. ఎక్స్ వేదిగా నిర్వహించిన 'ఆస్క్ కేటీఆర్' క్యాంపెయిన్‌లో యూజర్లు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. దేశంలోని అనేక పార్టీల నేతలు ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడంతోపాటు, పార్టీలను బలోపేతం చేసేందుకు పార్టీ అధ్యక్షులు పాదయాత్రలు చేస్తున్నారు, మీరెప్పుడు చేస్తారని అడిగారు. దీనికి స్పందించిన కేటీఆర్ ఖచ్చితంగా తన పాదయాత్ర ఉంటుందని వెల్లడించారు. దాదాపు గంటన్నపాటు సాగిన ఈ సంభాషణలో కేటీఆర్ అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. కాంగ్రెస్ పాలన తెలంగాణకు ఒక శాపంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే ఉద్దేశం ఏమాత్రం లేదు. అందుకే అబద్ధాలు, అసత్యాల మీద సమయం గడుపుతూ ప్రజలను మోసం చేస్తున్నది. గత పది నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఒక్క మంచి కూడా గుర్తుకు రావడం లేదు. అబద్ధపు హామీల మీద ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నుంచి ఇంతకంటే గొప్ప పరిపాలన ఆశించలేం. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ వేధింపులను ప్రారంభించింది. అయితే వీటికి భయపడేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. సన్నవడ్లకు కూడా బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ హామీ బోగస్‌గా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లు వేసి మద్దతు ధర లేక రైతుబంధు లేక నష్టపోతున్న రైతన్నల తరఫున పోరాడుతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పాలన ఫ్రమ్ ఢిల్లీ, టూ ఢిల్లీ, ఫర్ ఢిల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. నాలుగేండ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం పోవడం ఖాయమని కేటీఆర్ అన్నారు. అయితే కొత్త ప్రభుత్వానికి ప్రస్తుత సర్కార్ చేసిన నష్టం నుంచి తెరుకొని ముందుకు తీసుకుపోవడం అతిపెద్ద సవాలుగా మారుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక ప్రగతి పూర్తిగా పతనమైందని చెప్పారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం వెనక్కి పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆదాయ వనరులు నుంచి మొదలు వ్యవసాయ రంగం, అన్ని రంగాలు తిరోగమనంలో ఉన్నాయన్నారు. నిరుద్యోగిత పెరిగిందన్నారు. తెలంగాణ నుంచి అనేక కంపెనీలు వెనక్కి వెళ్లిపోతున్నాయని చెప్పారు. ఈ అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ప్రణాళికలు ఉన్నాయో ఎవరికీ తెలియడం లేదన్నారు. కాంగ్రెస్ పాలన వలన జరుగుతున్న నష్టాన్ని పూడ్చుకోవడం అప్పుడప్పుడే సాధ్యం కాదు అన్నారు. కాంగ్రెస్ దళారీ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని కేటీఆర్ ఆరోపించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవడం, పంట కొనుగోళ్లపై ఆయన స్పందించారు. వానాకాలం వరికోతలు సాగుతున్నప్పటికీ.. రైతుబంధు, రైతుభరోసా ఊసే లేదని ఆక్షేపించారు. కనీసం పంట కొనుగోలు చేయడం లేదని.. దీంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అకాల వర్షాలకు చాలాచోట్ల కల్లాల్లో, మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసిందని పేర్కొన్నారు. ఈ సీజన్లో 91 లక్షల 28 వేల టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి.. అక్టోబర్ 28 వరకు 913 మంది రైతుల నుంచి కేవలం 7,629 టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారని తెలిపారు. 'రైతన్న అంటే ఎంత నిర్లక్ష్యమో చూడండి' అని వ్యాఖ్యానించారు. దళారులతో కుమ్మక్కైన కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయడం లేదని.. ఇప్పటివరకు పూర్తిస్థాయిలో మిల్లుల కేటాయింపు జరగలేదని కేటీఆర్ విమర్శించారు. సేకరించిన ధాన్యాన్ని ఏ మిల్లుకు పంపాలో తెలియక ఐకేపీ కేంద్రాల్లోను కొనుగోలు పక్రియ నిలిచిందన్నారు. కనీసం పండించిన చేసిన పంటను కొనుగోలు కూడా చేయడం లేదని.. ఫలితంగా రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు చాలా చోట్ల కల్లాలలో, మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసి ముద్దయ్యిందని పేర్కొన్నారు. ఈ సీజన్‌లో 91.28 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామన్నారని.. అక్టోబర్‌లో నెలలో 8.16 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని పౌరసరఫరాల శాఖ లక్ష్యంగా పెట్టుకుందని గుర్తు చేశారు. అక్టోబర్ 28 నాటికి వరకు 913 మంది రైతుల నుంచి కేవలం 7,629 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారని.. దాన్ని బట్టి రైతన్న అంటే ఎంత నిర్లక్ష్యమో ప్రజలు చూడాలన్నారు. దళారులతో కుమ్మక్కు అయిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం లేదని.. నేటి వరకు పూర్తి స్థాయిలో మిల్లుల కేటాయింపు జరగనేలేదని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని ఏ మిల్లుకు పంపాలో తెలియక.. ప్రారంభించిన ఐకేపీ కేంద్రాల్లోను కొనుగోలు పక్రియ నిలిచిందన్నారు. రైతులు కల్లాల్లో కన్నీళ్లు పెడుతుంటే... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం డైవర్షన్ పాలిటిక్స్‌లో బిజిబిజీగా ఉన్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు శాపంగా మారిందని ఆయన అన్నారు. ప్రస్తుత పాలన ఫ్రం దిల్లీ, టూ దిల్లీ, ఫర్ దిల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో జరిగిన పతనం నుంచి తెలంగాణ కోలుకోవడం అసాధ్యమని చెప్పారు. ప్రజలపక్షాన కొట్లాడటమే ప్రస్తుతం తమముందున్న బాధ్యత అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో భారాస తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. 'పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున కచ్చితంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృతస్థాయి పాదయాత్ర నిర్వహిస్తానని అన్నారు. కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు. పార్టీకీ మార్గదర్శనం చేస్తున్నారు. పార్టీ నేతలపై వేధింపులు,అక్రమ కేసులు పెడుతున్న పోలీసులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. మా సోషల్ మీడియా వారియర్లు అద్భుతంగా పని చేస్తున్నారని కేటీఆర్ తెలిపారు. తాము అధికారంలో ఉన్న పదేండ్లలో ఏనాడూ ఇతరుల కుటుంబ సభ్యులను రాజకీయ అంశాల్లోకి లాగలేదు. దాదాపు రెండు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో కుటుంబ సభ్యులను అవహేళన చేసి మాట్లాడినప్పుడు, రాజకీయాలు వదిలేయాలన్నంత భావోద్వేగానికి గురైన విషయాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. కేవలం రాజకీయాల కోసం ఇతరుల కుటుంబ సభ్యులను ఎందుకు లాగుతారో అర్థంకాదని, ఈ విషయం తనకు అత్యంత బాధ కలిగిస్తుందన్నారు.

నీచమైన రాజకీయాల కోసం తన కుటుంబాన్ని లాగుతున్న ముఖ్యమంత్రి పైన, ఆయన వందిమాగదుల పైన ప్రజల మద్దతుతో పోరాటం చేస్తానని చెప్పారు. చెరువుల సంరక్షణ పేరుతో ప్రభుత్వం పేపర్ మీద గొప్పలు చెబుతున్నప్పటికీ అసలైన ఎజెండా అవినీతి మాత్రమే. మూసీ బ్యూటిఫికేషన్‌కి తాము వ్యతిరేకం కాదు. కానీ మూసీ లూటిఫికేషన్‌కి వ్యతిరేకం. మూసీ ప్రక్షాళణ దేశంలోనే అతిపెద్ద అవినీతి స్కాం అవుతుంది. హైడ్రా కేవలం కొందరిని మాత్రమే లక్ష్యంగా చేసుకొని పనిచేస్తుంది. ఇప్పటిదాకా ఒక్క పెద్ద బిల్డర్‌ని కూడా హైడ్రా ముట్టుకోలేదు. కేవలం పేదలను మధ్యతరగతి ప్రజలను మాత్రమే నిర్దయగా దోచుకున్నదని కెటిఆర్ దుయ్యబటటారు.

# మాది మంచి ప్రభుత్వమే..కానీ మెతక కాదు



**ఏలూరు:** గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు సరిగా అమలు చేయలేదు.. కుటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేసి చూపుతోందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. దీపం పథకం కింద ఏడాదికి 2,684 కోట్లు, ఐదేళ్లకు13,425 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు.

దీపం ఉచిత సిలిండర్లు కోటి ఎనిమిది లక్షల మందికి ఇవ్వబోతున్నామని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఏలూరు జిల్లా ద్వారక తిరుమల మండలం ఐఎస్ జగన్నాధపురంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దీపం పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 14 ఏళ్ల క్రితం ఐఎస్ జగన్నాధపురం ఆలయానికి వచ్చాను.. ఇక్కడ స్వయంభుగా వెలసిన లక్ష్మినరసింహ స్వామిని ఎప్పుడు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటానని చెప్పారు. లక్ష్మీ నరసింహస్వామి 14 ఏళ్ల పరీక్ష పెట్టాడు.. గతంలో ఎదురైన ఓటమితో జీవితం అంధకారం అయ్యింది.. అలాంటి సమయంలో జనసైనికులతో పాటు ధైర్యం ఇచ్చింది లక్ష్మీనరసింహస్వామి అని పవన్ కళ్యాణ్ అన్నారు. దీపం పథకం కేవలం వంటింట్లో వెలగడానికే కాదు.. పేదల ఆకలి తీర్చడానికి అని తెలిపారు. ఐఎస్ జగన్నాధపురం ఆలయానికి రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలన్నీ పక్కాగా అమలు చేస్తాం.. హామీలు అమలు చేయకపోతే జనసైనికుల ప్రేమ ఎంత బలంగా ఉంటుందో కోపం కూడా అంతే బలంగా ఉంటుందని చెప్పారు. పదవి వచ్చాక పదింతలు ఎక్కువగా కష్టపడే వ్యక్తిని అని అన్నారు. అభిమానులు సినిమా పేర్లు జపించడం కంటే భగవన్నామస్మరణ చేస్తే ఇంకా బాగుంటుంది.. సినిమాలో ఒక సరదా మాత్రమే.. సినిమాలు ఉండాలని అన్నారు. వైసీపీ చేసిన తప్పుడు విధానాల వల్ల వ్యవస్థ పాడయింది.. వైసీపీ ఓడి 11 సీట్లు మిగిలినా వాళ్ల నోళ్లు మూతపడటం లేదు.. వైసీపీ నేతలకు చింత చచ్చినా పులుపు చావలేదు. వైసీపీకి 11సీట్లువచ్చినా విమర్శలు మానలేదు. మూడు నెలలుగా వైసీపీ నేతలకు నోరు ఎక్కువైంది. ఇది మంచి ప్రభుత్వమే కానీ, మెత్తని ప్రభుత్వం కాదు. మీకు యుద్ధమే కావాలనుకుంటే సిద్ధమే.. కానీ అభివృద్ధికి ఉపయోగపడే యుద్ధం కావాలి. ఆడబిడ్డలకు ఆపద కలిగించినా, చాలా తీవ్రంగా పరిగణిస్తాం. నేరాలు పెరిగాయి, శిక్షలు తగ్గాయి. పోలీసులకు డిజిటల్ క్రైమ్ యాక్టు తీసుకురాబోతున్నాం' అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. లక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా చెబుతున్న భవిష్యత్తులో వైసీపీ వాళ్ల నోటి నుంచి ఇంకేమీ రాకుండా చేస్తామని పవన్ కళ్యాణ్ అన్నారు. ఇది మంచి ప్రభుత్వమే కానీ మెతక ప్రభుత్వం కాదని అన్నారు. వైసీపీ వాళ్ళకి యుద్ధమే కావాలంటే యుద్ధమే ఇస్తాం.. గొడవే కావాలంటే అభివృద్ధికి పాటుపడే గొడవ ఇస్తామని పేర్కొన్నారు. ఆడపిల్లల మాన, ప్రాణాలకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా చూడటమే లక్ష్యమని తెలిపారు. సోషల్ మీడియాలో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని పవన్ సూచించారు. తాము ఎవరికీ అన్యాయంగా ఎదురు తిరగలేదు.. ఆడబిడ్డల గురించి, ఇంటి ఆడపడుచుల గురించి అసభ్యంగా మాట్లాడలేదని పవన్ కళ్యాణ్ అన్నారు. సనాతన ధర్మంపై పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మంపై రకరకాలుగా కొంతమంది మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ నేలపై అందరూ నివసిస్తున్నారని.. తాను అన్ని మతాలను గౌరవిస్తానని స్పష్టం చేశారు. మన సనాతన ధర్మాన్ని, హిందూ దేవాలయాలకు వెళ్లినపుడు కొన్ని విలువలు పాటించాలని సూచించారు. ఐయస్ జగన్నాధపురం లోనే మన సనాతన ధర్మం ప్రపంచానికి దిక్సూచిగా ఉండాలని దీక్ష చేపట్టానని గుర్తుచేశారు. సనాతన ధర్మం ఉంటే తప్ప.. ఈ దేశం నిలబడదని ఉద్ఘాటించారు. హైందవ ధర్మాన్ని, హిందూ ధర్మాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో పోస్టులు పడితే, సహించేది లేదని పవన్ కళ్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. సనాతన ధర్మ పరిరక్షణ విభాగాన్ని జనసేన పార్టీ తరపున ప్రారంభిస్తున్నామని తెలిపారు.

## త్వరలోనే సిఎం రేవంత్ రెడ్డి ఔట్

**హైదరాబాద్:** త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి ఊడిపోవడం ఖాయం అని బీజేఎల్పీ నాయకుడు యేలేటి మహేశ్వర్ రెడ్డి జోస్యం చెప్పారు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలలో ఎవరో ఒకరు ముఖ్యమంత్రి అవుతారని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ పార్టీ నేతలపై యేలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డికి అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. 2025 జూన్ నుంచి డిసెంబర్‌లోగా తెలంగాణకు కొత్త ముఖ్యమంత్రి రాబోతున్నారని జోస్యం చెప్పారు. ఎమ్మెల్యేల ఫిరాయింపుల అంశం కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తలనొప్పిగా మారిందన్నారు. కాంగ్రెస్ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు కేసీఆర్‌కు టచ్‌లో ఉన్నారని మహేశ్వర్ రెడ్డి చెప్పుకొచ్చారు. జీవన్ రెడ్డి లాంటి సీనియర్ నేతలు సైతం రేవంత్ వైఖరిపై తీవ్ర ఆగ్రహంలో ఉన్నారన్నారు. యేలేటీ. కేరళలో ప్రియాంక గాంధీ నామినేషన్ వేసేటప్పుడు వెళ్లినా.. రేవంత్‌ను రాహుల్ గాంధీ కలవలేదన్నారు. ఢిల్లీలో మూడుసార్లు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో.. ఖాళీగా తిరిగి వచ్చారన్నారు. దీనికి సంబంధించి పక్కా ఆధారాలు తన వద్ద ఉన్నాయని మహేశ్వర్ రెడ్డి చెప్పుకొచ్చారు. మూసీ అంశాన్ని ఒరిజినల్ కాంగ్రెస్ మంత్రులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని బీజేఎల్పీ నేత వ్యాఖ్యానించారు. ఇదే విషయాన్ని వారు తలు ఎప్పటికప్పుడు అధిష్టానానికి చెప్తున్నారని పేర్కొన్నారు. నేరుగా కొంత మంది, మెయిళ్ల ద్వారా కొంతమంది, ఇతర మార్గాల ద్వారా మరికొంత మంది చేరవేస్తున్నట్లు మహేశ్వర్ రెడ్డి తెలిపారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారని మంత్రులు, అధిష్టానం నమ్ముతుందని.. ఇది సాధారణ ప్రజల్లోకి సైతం చేరిందన్నారు. సెలక్షన్, కలక్షన్, కరప్షన్ అనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విధానమని కాంగ్రెస్ హైకమాండ్‌కు ఆధారాలతో సహా వెళ్లినట్లు తమకు పక్కా సమాచారం ఉందన్నారు. మూసీ, హైడ్రా మీద కాంగ్రెస్ అధిష్టానానికి అనేక అనుమానాలు ఉన్నాయని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి.. వైఎస్ఆర్ కంటే ప్రమాదకరం అనే భావనలో కాంగ్రెస్ హైకమాండ్ ఉందన్నారు. రేవంత్ రెడ్డి సెల్ఫ్ ఎజెండా మీద మాజీ కేంద్ర మంత్రి పల్లం రాజు పూర్తి నివేదికను సోనియా గాంధీకి అందజేశారని అన్నారు. లక్షా యాభై వేల కోట్లతో మూసీ ప్రాజెక్టు అంశాన్ని పార్టీ అధిష్టానం వద్ద రేవంత్ రెడ్డి దాచిపెట్టారన్నారు. అనేక సందర్భాల్లో సీఎం, డిప్యూటీ సీఎం పరస్పర విరుద్ధమైన ప్రకటనలు ఇచ్చారని బీజేఎల్పీ నేత గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మూసీకి లక్షా యాభై వేల కోట్లు అని చెప్తే.. భట్టి విక్రమార్క దాన్ని ఖండించారని గుర్తు చేశారు. మూసీ, హైడ్రాల అంశంలో భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిల వ్యాఖ్యలు ఒకలా ఉంటే.. సీఎం రేవంత్ మాత్రం మరోలా మాట్లాడుతున్నారని విమర్శించారు.

## గురుకుల విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు

హైదరాబాద్: తెలంగాణలో గురుకులాలకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెరిగాయి. 40శాతం మేర పెంచినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఎన్నడు లేని విధంగా హాస్టల్, గురుకుల విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ 40శాతం పెంచారని గుర్తుచేశారు. శుక్రవారం సచివాలయంలో మంత్రి సీతక్క మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు 40శాతం చార్జీలను పెంచిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పెంచిన చార్జీలు అందుకుబోతున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే విద్యార్థులకు అసలైన దీపావళి అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు.

ఇక హాస్టల్ విద్యార్థులు అర్థాకలితో అవస్థలు పడాల్సిన అవసరం లేదని చెప్పారు. పెంచిన చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లది, హాస్టల్ సిబ్బందిది అని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.డైట్ చార్జీలు ఏడేళ్లుగా, కాస్మోటిక్ చార్జీలు గత 16 సంవత్సరాలుగా పెరగలేదని అన్నారు. ఏడు సంవత్సరాల క్రితం డైట్ చార్జీలు కొంచెం పెంచి.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుందని మంత్రి సీతక్క మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో విద్యా వ్యవస్థ నాశనమైందని మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క విమర్శలు చేశారు. విద్యా శాఖకు కేసీఆర్ ప్రభుత్వం చేసింది శూన్యమని విమర్శించారు. విద్యార్థుల బాధలు తెలిసిన రేవంత్ రెడ్డి సీఎంగా ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ఉద్ఘాటించారు. ఏడేళ్లుగా ధరలు విపరీతంగా పెరిగాయని.. అందుకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ ఛార్జీలు ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచకపోవడంతో పిల్లలు అర్ధాకలితో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

జాతీయ దినపత్రిక Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
ఉదయం న్యూస్

# సంపాదకీయం

## ప్రతిష్టాత్మకంగా మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలు !

ఈ నెలలోనే పలు రాష్ట్రాలకు ఎన్నికలు జరుగబోతున్నాయి. అలాగే యూపి, పంజాబ్, వయనాడ్‌లలో ఉప ఎన్నికలు కూడా ఉన్నాయి. ఓ రకంగ చెప్పాలంటే హర్యానా, కాశ్మీర్ ఎన్నికల తరవాత జరుగుతున్న ఈ ఎన్నికలు మోడీకి, రాహుల్‌కు పరీక్ష లాంటివి. అలాగే మహారాష్ట్రలో కూడా ఎన్నికలు బిజెపి కూటమికి సవాల్‌గానే చూడాలి. కాంగ్రెస్ కూటమి అక్కడ బలంగానే ఉంది. ఇకపోతే జార్ఖండ్‌లో కూడా బిజెపి ఎత్తులు వేసి హేమంత్ సోరెన్‌ను ముప్పుతిప్పలు పెట్టింది. కేసుల్లో జైలుకు తోసింది. తిరిగి బయటకు వచ్చాక కూడా స్థిరంగా పాలన చేసుకునే పరిస్థితి లేదు. ఈ నెల 20న మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలు జరగ నున్నాయి. ఆ రాష్ట్ర ప్రజలే కాదు, యావద్దేశ జనులూ ఈఎన్నికల ఫలితాలు ఎలా ఉండనున్నాయనే ఉత్కంఠతో ఉన్నారు. మహారాష్ట్రలోను, విశాల భాతదేశంలోను ప్రజలంతా ఇక్కడి ఎన్నికలపై ఆసక్తిగా చూస్తున్నారు. 'లడ్కీ బహిన్' పేరుతో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం సరికొత్తగా అమలు పరుస్తున్న 'సంక్షేమ' పథకం గట్టెక్కిస్తుందని నమ్మకంగా ఉన్నారు. సంవత్సరాదాయం రూ. రెండున్నర లక్షల కంటే తక్కువగా ఉన్న ప్రతి కుటుంబానికి నెలా నెలా ఆ కుటుంబ గృహిణికి రూ.1500 బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు ఈ ఉదార ఆర్థిక హాయమే చర్చనీయాంశంగా ఉన్నది. అయితే అది ఒక నిర్ణాయకమైన రాజకీయ ప్రశ్నను కూడా లేవనెత్తుతున్నది. తెలంగాణలో కూడా ఎన్నికల ముందు రెండున్నర వేలు ఆడిబిడ్డ ఖాతాలో వేస్తామని ఇలాంటి హామీనే ఇచ్చారు. రాష్ట్రాల్లో లేదా కేంద్రం లో మరోమారు అధికారం కోసం ఎన్నికల ముందు ఇలాంటి హామీలు ఇవ్వడం అన్నది సర్వసాధారణంగా మారింది. ఓ రకంగా చెప్పాలంటే క్విడ్‌ప్రోకో లాంటిదే. తాయిలాలు ప్రకటించడం...ఎన్నికల్లో గెలవడం అన్నది కొత్త పరిభాషగా మారింది. బిజెపి కూడా ఇదే కోవలో ప్రయాణం చేస్తోంది. పేదలకు లేదా మహిళలు, లేదా బడుగు బలహీన వర్గాల ఓట్లను గంపగుత్తగా దక్కించుకునేందుకు ఇలాంటి ఎత్తుగడలు వేస్తున్నారు. నగదు సహాయం పేరిట లంచాలు ఇవ్వడం ఇదే మొదటిసారి కాదు. ఓటర్లకు ప్రత్యక్ష నగదు చెల్లింపులు చేయడం అన్నది ఎన్నికల్లో జరుగుతూనే ఉంది. ఈ క్రమంలోనే మహారాష్ట్ర ఎన్నికల్లో ఏక్‌నాథ్ షిండే తన అధికారం నిలుపుకునేందుకు లడ్కీ బహిన్ పథకం తీసుకుని వచ్చారు. ఇలా ఆర్థిక సహాయం అందించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం నెలకు ఇంచుమించు రూ.3700 కోట్లు వెచ్చించనున్నది. వార్షికంగా రూ.46 వేల కోట్ల భారం ఆ రాష్ట్ర ప్రభుత్వంపై పడనున్నది. మహారాష్ట్ర ప్రభుత్వ రుణభారం ఇప్పటికే రూ.7.8 లక్షల కోట్లుగా ఉన్నదని అంచనా. ప్రతిపక్ష కూటమి మహా వికాస్ అగాఢీని చిత్తుచేసేందుకు ఉద్దేశించిన తెలివైన రాజకీయంగా దీనిని చెప్పుకోవాలి. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో పాలక మహాయుతి కూటమి రాష్ట్రంలోని 48 ఎంపి సీట్లలో కేవలం 17ను మాత్రమే గెలుచుకోగలిగింది. ఈ కారణంగా ఓటర్ల బృందాలను ఆకట్టుకునే క్రమంలో లడ్కీ బహిన్ పథకాన్ని ఏక్‌నాథ్ షిండే ప్రకటించారు. మహిళలు, యువత లక్ష్యంగా లడ్కీ బహిన్, నిరుద్యోగ యువతకు 'లడ్కా భావు' పేరిట నగదు సహాయం చేసేందుకు షిండే సర్కార్ నిర్ణయించింది. లోక్‌సభ ఎన్నికలలో ప్రతిపక్ష ఇండియా కూటమి రాజ్యాంగం ప్రమాదంలో పడిందన్న నినాదంతో బిజెపిని ముచ్చెమటలు పోయించింది. ఈ ప్రమాదం నుంచి తప్పించుకునే క్రమంలో ఇప్పుడు షిండే ప్రభుత్వం నగదు ఆధారిత పథకాలను శాసనసభ ఎన్నికల ప్రధాన ప్రచారాంశంగా చేయడం గమనార్హం. ఇక జార్ఖండ్‌లోనూ ఇండియా కూటమి బాగానే పనిచేస్తోంది. ఇక్కడ సంక్షేమ పథకాల వైపు మొగ్గుతారా? సానుభూతి అంశాలకు పీటవేస్తారా? అన్నది జార్ఖండ్ ఓటర్ల మనోభావాల మీద గెలుపోటములు ఆధారపడ్డాయి. ఇద్దరి అమ్ముల పొదిలోనూ ఈ రెండంశాల విడివిడి అస్త్రాలున్నాయి.

18–50 ఏళ్ల మధ్య వయస్కులైన ప్రతి మహిళకు నెలనెలా వెయ్యి రూపాయలిచ్చే 'మయ్యా సమ్మాన్ యోజన' తో 53 లక్షల మంది లబ్దిదారులు ప్రయోజనం పొందుతున్నారు. దీంతోపాటు 200 యూనిట్లలోపు విద్యుత్ బిల్లుల మాఫీ వల్ల 40 లక్షల కుటంబాలు, వ్యవసాయ రుణాల మాఫీ వల్ల 1.7 లక్షల కుటుంబాలు తమకు సానుకూలంగా ఉన్నారని, వారే ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకుంటారని జెఎంఎం, 'ఇండియా' నమ్మకంతో ఉంది. దీనికి ధీటుగా బిజెపి కూడా తాయిలాలను ప్రకటించింది. తాము అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు కనీస నెలసరి ఆదాయం అందించడం, ఉచిత వంటగ్యాస్, ఉద్యోగ కల్పన, నిరుద్యోగ భృతి, గృహ సదుపాయం.. 'పాంచ్ ప్రాణ్' అమల్లోకి తెస్తామని బిజెపి ప్రచారం చేస్తోంది. ఇవికాకుండా.. బిజెపి ఆదివాసీ వ్యతిరేక పార్టీ అని, అందుకే ఎస్‌టిలకు ప్రాధాన్యత ఇవ్వకపోగా సిఎం హేమంత్ సోరెన్‌ను అక్రమంగా జైలుపాలు చేసిందని జెఎంఎం ప్రచారం ఉధృతం చేస్తోంది. సరిహద్దుల నుంచి వచ్చే బంగ్లాదేశ్ చొరబాటుదారుల వల్ల స్థానిక ఆదివాసీల ప్రయోజనాలకు తీవ్రభంగం వాటిల్లుతోందని, తాము అధికారంలోకి వస్తే ఈ పరిస్థితిని ఎన్‌ఆర్‌సి అమలుతో కట్టడిచేస్తామని బిజెపి చెబుతోంది. ఈ రెండు రాష్ట్రాల్లోనూ 'ఇండియా' ఎన్‌డిఎ కూటములుగా ముఖాముఖి తలపడుతున్నాయి. తెలంగాణ లాగానే జార్ఖండ్ కూడా పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకుంది. 2000లో బీహార్ రాష్ట్ర విభజన జరిగి, జార్ఖండ్ ఏర్పడింది. 24 ఏళ్లలో ఇది అయిదో ఎన్నిక. నవంబరు 13, 20 తేదీల్లో రెండు విడతలుగా రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్నాయి. నవంబరు 23న ఓట్ల లెక్కింపు. ప్రతి రాష్ట్ర ఎన్నిక లాగానే, జార్ఖండ్ ఎన్నికల్ని కూడా బిజెపి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. మాజీ ముఖ్యమంత్రి చాంపయ్ సోరన్ తో పాటు పలువురు పేరున్న నాయకుల్ని పార్టీలోకి తిరిగి తెచ్చుకుంది. మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న అర్జున్ ముండే ముఖ్యమంత్రి అభ్యర్థి అయ్యే అవకాశాలున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు. సోరెన్ లాగే, సంతాలీ అయిన మాజీ ముఖ్యమంత్రి బాబూలాల్ మరాండిని ఏడాది కిందటే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని చేసింది. ఈ ముగ్గురే కాకుండా మరో మాజీ ముఖ్యమంత్రి మధు కోడా సేవల్ని కూడా ఉపయోగించు కుంటోంది. రెండు నెలల వ్యవధిలో రెండు మార్లు రాష్ట్రంలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోడీ, ఎన్నికల పక్రియ ముగిసే లోపు మరో ఆరేడు సార్లు పర్యటించేలా ప్రచార ప్రణాళిక రచిస్తున్నారు. దానికి తోడు కేంద్ర ఇతర మంత్రులు, పలువురిని ప్రచారంలో మోహరిస్తున్నారు. మొత్తంగా మహారాష్ట్రలో అధికారం నిలబెట్టుకోవడం, జార్ఖండ్‌లో అధికారం దక్కించుకోవడం లక్ష్యంగా బిజెపి పావులు కదుపుతోంది. అయితే ధరల పెరుగుదల, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలు బిజెపిని వెన్నాడుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో ప్రజలు ఎవరిని ఆదరిస్తారన్నది చూడాలి.

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా వడ్డేపల్లి హనుమంతు నియమకం..!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

తెలంగాణ చేనేత ఐక్య వేదికరిజిస్టర్డ్ నెంబర్ 184 /2023తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి గా వడ్డేపల్లి హనుమంతు. నియమిస్తూ తెలంగాణ చేనేత ఐక్యవేదిక అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ నియమించారు.. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ. నా మీద నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా నాకు నియమించిన తెలంగాణ చేనేత ఐక్యవేదిక అధ్యక్షుడు రాపోలు వీర మోహన్. కృతజ్ఞత తెలుపుతూ. రాబోయే కాలంలో తెలంగాణ లో రాష్ట్రం, కులభాంధవులను కలిసి.. సంఘాన్ని బలోపేతం చేస్తానని. పద్మశాలీలు ఐక్యత కు, కృషి చేస్తానని మరొక్కసారి తెలంగాణ చేనేత ఐక్యవేదిక అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## రాజకీయాలు వదిలేద్దామనుకున్నా కేటీఆర్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం**

రాజకీయాలు వదిలేద్దామనుకున్నా కేటీఆర్‌తన 18 ఏళ్ల రాజకీయ జీవితంలో కుటుంబ సభ్యులు, పిల్లలు సైతం ఇబ్బందులు పడ్డారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఒక దశలో రాజకీయాల నుంచి వైదొలగాలని అనుకున్నానని, అయితే పోరాడాలని నిర్ణయించుకుని నిలబడినట్లు చెప్పారు. ఎక్స్ లో నెటిజన్ల ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ..

ప్రస్తుత రాజకీయాలు ఏం బాలేవని అన్నారు. రాజకీయాల్లోకి కుటుంబ సభ్యుల్ని ఎందుకు లాగుతున్నారో అర్థం కావడం లేదన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఇలా చేయలేదని చెప్పారు.

## హెూంగార్డు సిబ్బంది కి కమిషనర్ కార్యాలయంలో వారి సమస్యలు అడిగి తెలుసుకున్న పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



హెూంగార్డుల సంక్షేమానికి ఎల్లావేళలా కృషి చేస్తాంయూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యం, హెూంగార్డు నుండి ఉన్నతాధికారి వరకు అందరం ఒక కుటుంబ సభ్యులము, మన కుటుంబం పోలీస్ కుటుంబం

హెూం గార్డ్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమేపోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. హెూంగార్డ్ సిబ్బందికి యూనిఫామ్ అలవెన్స్ త్వరలో అందజేస్తామని తెలిపారు. మరియు రైన్ కోట్స్ హెల్త్ కార్డు, గురించి పై అధికారులకు ప్రపోజల్స్ పంపించడం జరిగింది త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయడం జరుగుతుందన్నారు. యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యమని యూనిఫాంలో ఉన్న వారిని పదిమంది గమనిస్తూ ఉంటారని అది తెలుసుకొని విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి దర్బార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. హెూంగార్డు సిబ్బందికి విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ముందుంటా మన్నారు, యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని అందరము ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారిమని తెలిపారు, క్రమశిక్షణ తప్పిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, ప్రతి శనివారం పెరేడ్ నిర్వహించినప్పుడు మీ సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు వెంటనే తెలపాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ శాఖ ఉన్నతాధికారులు సిబ్బంది కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో పనిచేస్తూ నలుగురికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పోలీసు శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని, ప్రతి పోలీస్ స్టేషన్ లో పోలీసు సిబ్బందితో బాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్ధవంతంగా విధులు నిర్వహించారని, ఇక ముందు కూడా ఇదే స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించే వారిని గుర్తించి రివార్డులు అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖలో పని చేస్తున్నప్పుడు సర్వీస్ నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించరాదని, డ్యూటీలో ఉన్న ఆఫ్ డ్యూటీలో ఉన్న పోలీస్ శాఖ ప్రతిష్టను భంగపరిచే విధంగా ప్రవర్తించరాదని, అందరూ క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. పోలీస్ శాఖ లో పనిచేస్తూ నిబంధనలు అతిక్రమిస్తే భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. మీమీ సమస్యలు ఏమైనా ఉంటే వారి అధికారులకు, ఏఆర్ అడిషనల్ డీసీపీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్, ఆర్ఎస్ఐ, లేదా సిపి కార్యాలయానికి వచ్చి నేరుగా తెలపాలని సూచించారు. ఈ దర్బార్ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, ధరణి కుమార్, ఆర్ఎస్ఐ బాలకృష్ణ, హెూంగార్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, జిల్లాలో ఉన్న హెూంగార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ ఇంటి పట్టాల కేసు కంచికేనా....?

**పలువురు అమాయకులపై అప్పట్లో కేసులు నమోదు**

**బద్వేల్ నియోజకవర్గంలో 4 వేల కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములు**

**ఇంటి స్థలాలు కబ్జా**

**అంచనా వేసిన పోలీస్ రెవెన్యూ అధికారులు**

**ప్రభుత్వ ఇంటి స్థలాలు నకిలీ పట్టాల తయారీలో మహిళ డాన్ కీలకం**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ లో భూభాగోతం రెండు సంవత్సరాల క్రితం వెలుగులోకి వచ్చింది అప్పట్లో కొందరు వైసీపీ నేతలు రెవిన్యూ సిబ్బందితో కుమ్మక్కై డీకేటీ పట్టా భూములకు సైతం నకిలీ పట్టాలు తయారు చేయించి విక్రయాలు చేశారు కోట్లాది రూపాయల సొమ్ము చేసుకున్నారు దీనిపై అప్పటి ఆర్డీవో దృష్టి పెట్టడంతో 17 మందిపై కేసు నమోదు అయింది నిందితులనుంచి పెద్ద ఎత్తున నకిలీ పట్టాలు రెవెన్యూ స్టాంపులు స్వాధీనం చేసుకున్నారు ఆ తరువాత ఈ కేసు మరుగున పడింది బద్వేల్ లో భూ అక్రమాలపై తాజాగా కూటమి ప్రభుత్వం చర్యలకు దిగింది ఈ నేపథ్యంలో నకిలీ పట్టాల కేసులపై దృష్టి సారించినిందితులకు శిక్ష పడేలా చేయాలని బాధితులు సంబంధిత అధికారులను కోరుతున్నారుబద్వేల్ పట్టణం బద్వేలు గోపవరం మండల కలయిక పట్టణానికి సంబంధించి గోపవరం మండలం మడకలవారిపల్లె రెవెన్యూ పొలం ఎక్కువగా ఉంది ఎక్కువ శాతం ప్రభుత్వ భూములు ఇంటి స్థలాలు ఉన్నాయి పట్టణం నానాటికి విస్తరిస్తుంది చుట్టుపక్కల గ్రామీణ ప్రజలు తమ పిల్లల చదువుల కోసం వృత్తి వ్యాపారాల రిత్యా బద్వేల్ పట్టణానికి వచ్చి నివాసం ఉంటున్నారు దీంతో స్థలాల ధరలకు రెక్కలు వచ్చి డీకేటి భూములు కూడా లక్షల రూపాయలు పలుకుతున్నాయి ఈ క్రమంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో డీకేటి భూములకు నకిలీ పట్టాలు విక్రయించి భూముల వివాదాలకు తెర లేపారు భూమాఫియా గ్యాంగ్ బద్వేల్ లో ప్రభుత్వ స్థలాలను పేదల భూములను నకిలీ పట్టాలతో ఆక్రమించిన తీరు అప్పట్లో కడప జిల్లాలో కలకలం రేపింది ఈ వ్యవహారంలో కొందరు వైసీపీకి చెందిన నేతలు ప్రధానంగా బద్వేలు పట్టణంలో కీలకమైన ఎన్జీవో కాలనీలో నకిలీ పట్టాలు పుట్టించి కోట్ల రూపాయలు సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి బద్వేలు రెవెన్యూ డివిజన్ అయిన తర్వాత మొదటి ఆర్డిఓ ఆకుల వెంకటరమణ నకిలీ పట్టాలపై ఉక్కు పాదం మోపడంతో ఈ వ్యవహారం బయటికి వచ్చింది నకిలీ ఇంటి పట్టాల తయారీలో కీలక సూత్రధారులు పాత్రధారులపై మెరుపుదాడులు చేశారు చాలావరకు ఆధారాలు సేకరించి పోలీసులకు ఫిర్యాదు చేశారు అప్పట్లో పోలీస్ శాఖ కూడా హడావుడి చేసి 17 మందిపై కేసు నమోదు చేసింది ఈ 17 మందిలో కొందరు ఏ పాపం తెలియని వారు కూడా ఉన్నారు అయితే కొందరి మాత్రమే అరెస్ట్ చేశారు మరికొందరు వైసీపీకి చెందినవారు కావడంతో వారిపై ఎలాంటి కేసులు నమోదు చేయలేదు భూముల కబ్జాలు బయటికి తీసి నకిలీల గుట్టు రట్టు చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసిన తీరు అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది అప్పట్లో బద్వేలు భూముల దందాపై ఇటు పోలీస్ ఇటు రెవెన్యూ శాఖలు చేపట్టిన చర్యలపై ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి ఒక బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములు ఇంటి స్థలాలు కబ్జాలకు గురి అయినట్లు రెవెన్యూ పోలీస్ అధికారులు అంచనా వేశారు

**పెద్దల బండారం బయటపడలేదు**

నకిలీ పట్టాలతో భూముల ఆక్రమునకు సంబంధించి బద్వేల్ లో వైసీపీకి చెందిన పెద్దల బండారం బయటపడుతుందని అందరూ ఎదురు చూశారు అయితే ఏమైందో ఏమోగానీ ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నకిలీ పట్టాల కేసు గప్చిప్ అయింది నకిలీ దందా నడిపే వారిపై మాత్రం చర్యలు తీసుకున్నారు తప్ప దందా వెనుక ఉన్న అసలు సూత్రధారులపై చర్యలు తీసుకోలేదు వారు ఎవరు అనే విషయాలపై ఆరా తీసి ఉంటే ఎన్నో విషయాలు వెలుగులోకి వస్తాయి ఇప్పటికైనా రెవెన్యూ పోలీస్ అధికారులు ఇలాంటి వారిపై ప్రత్యేక నిఘా పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది కాగా బద్వేల్ మండలం ఒక గ్రామానికి చెందిన మహిళా డాన్ బద్వేల్ పట్టణంలో ప్రభుత్వ ఇంటి స్థలాలు కబ్జా చేయడంలో నకిలీ ఇంటి పట్టాల తయారీలో చాలా కాలంగా కీలక పాత్ర పోషిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం ఇప్పటికీ అధికార పార్టీని అడ్డుపెట్టుకొని కబ్జాలు నకిలీ పట్టాలుతయారు చేయించడంలో మునిగి పోయినట్లు తెలిసింది నకిలీ పట్టాలు భూముల కబ్జాలపై పోలీసులు కేసు నమోదు చేసిన ఏడుగురి మాత్రమే అరెస్ట్ చేశారు మిగిలిన పదిమంది వైసిపి నాయకులు కవడంతో వారిపై కేసులు నమోదు చేసిన అరెస్ట్ చేయలేదు బద్వేలు పట్టణంలో గత 10 సంవత్సరాలుగా నకిలీ పట్టాలతో భూముల వివాదాలు జరుగుతూనే ఉన్నాయి ముఖ్యంగా వైసిపి ప్రభుత్వ హయాంలో ఇవి భరించలేనంత ఎక్కువయ్యాయి దీని వెనుక బద్వేలు నియోజకవర్గానికి చెందిన వైసిపి ముఖ్య నేతకు కావలసినవారు ఉండడంతోనే అప్పట్లో పోలీసులు రెవెన్యూ వారు ఈ కేసును పట్టించుకోలేదని విమర్శలు ఉన్నాయి

**కదలని డొంక**

ఏదైనా కేసులో చిన్న క్లూ దొరికితే చాలు దాన్ని శోధించి కలుగులో ఉన్న ఎలుకను పోలీసులు బయటికి తీసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి కానీ బద్వేలు లో రెండు సంవత్సరాల క్రితం వెలుగు చూసిన నకిలీ పట్టాలకు సంబంధించిన కేసులో ఎస్సీ ఎస్టి బిసి కులాలకు చెందిన వారిని మాత్రమే అరెస్టు చూపించారు ప్రముఖుల పేర్లు బయటికి వచ్చినప్పటికీ వారి అక్రమాల వ్యవహారం బయటికి పోక్కనివ్వకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది రాష్ట్రంలో ప్రస్తుతం ప్రభుత్వం మారింది అధికారులు మారారు ఇప్పటికైనా నకిలీ పట్టాల భూములు కబ్జాల కేసులను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని దీని వెనుక ఉన్న అసలు వ్యక్తులను బయటపెట్టాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు నకిలీ పట్టాల కేసు ప్రభుత్వ భూముల కబ్జాల విషయంలోనూ ఇప్పటికే బద్వేలు తెలుగుదేశం పార్టీ నాయకులు ముఖ్యమంత్రికి నివేదిక ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం

## ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు

**కౌతాళం ఉదయం న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమంలో అర్హులైన వారికి ఉచిత గ్యాస్ సిలిండర్లను సీనియర్ నాయకులు ఉలిగయ్య రైతు సంఘం ముఖ్య కార్యదర్శి వెంకటపతి రాజు మహిళలకు అందచేశారు. వారు మాట్లాడుతూ పేద మహిళలు వంటింటి కన్నీరు కర్చకూడదని,పొయ్యాల కట్టెలతో సతమవుతున్న ప్రతి ఆడపడుచు సంతోషంగా ఉండాలని, టెక్నాలజీ ఎంతో వేగంగా వెళ్తున్న కాలం దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం ఆలోచించి ఇలాంటి మహెూత్తారమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని,ఏమైనా పిర్యాదులు ఉంటే,అధికారులు మరియు మా దృష్టికి తీసుకురావాలని కోరారు.

లిఅనంతరం కౌతాళం నందు ఎన్టీఆర్ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పింఛన్లు పంపిణీ చెయ్యడం జరిగినది.ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు సౌద్రి బసవరాజు, డా" రాజనందా, పట్టాభి, జనసేన మండలనాయకులు,రామాంజినేయులు,లింగన్న,గిరి,చిన్న సిద్దయ్య,హాల్వీ సిద్దప్ప,కాకం రామంజిని,కృష్ణ,లింగేష,శ్రీరామ,గురు మైభు,అమ్మువలి, లక్కే గోవిందు మొదలగు మండల తహశీల్దార్ అధికారులు పాల్గొనరు.



# నకిలీ ఇంటి పట్టాల కేసు కంచికేనా....?

**పలువురు అమాయకులపై అప్పట్లో కేసులు నమోదు**

**బద్వేల్ నియోజకవర్గంలో 4 వేల కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములు ఇంటి స్థలాలు కబ్జా**

**అంచనా వేసిన పోలీస్ రెవెన్యూ అధికారులు**

**ప్రభుత్వ ఇంటి స్థలాలు నకిలీ పట్టాల తయారీలో మహిళ డాన్ కీలకం**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ లో భూభాగోతం రెండు సంవత్సరాల క్రితం వెలుగులోకి వచ్చింది అప్పట్లో కొందరు వైసీపీ నేతలు రెవిన్యూ సిబ్బందితో కుమ్మక్కై డీకేటీ పట్టా భూములకు సైతం నకిలీ పట్టాలు తయారు చేయించి విక్రయాలు చేశారు కోట్లాది రూపాయల సొమ్ము చేసుకున్నారు దీనిపై అప్పటి ఆర్డీవో దృష్టి పెట్టడంతో 17 మందిపై కేసు నమోదు అయింది నిందితులనుంచి పెద్ద ఎత్తున నకిలీ పట్టాలు రెవెన్యూ స్టాంపులు స్వాధీనం చేసుకున్నారు ఆ తరువాత ఈ కేసు మరుగున పడింది బద్వేల్ లో భూ అక్రమాలపై తాజాగా కూటమి ప్రభుత్వం చర్యలకు దిగింది ఈ నేపథ్యంలో నకిలీ పట్టాల కేసులపై దృష్టి సారించి
నిందితులకు శిక్ష పడేలా చేయాలని బాధితులు సంబంధిత అధికారులను కోరుతున్నారు
బద్వేల్ పట్టణం బద్వేలు గోపవరం మండల కలయిక పట్టణానికి సంబంధించి గోపవరం మండలం మడకలవారిపల్లె రెవెన్యూ పొలం ఎక్కువగా ఉంది ఎక్కువ శాతం ప్రభుత్వ భూములు ఇంటి స్థలాలు ఉన్నాయి పట్టణం నానాటికి విస్తరిస్తుంది చుట్టుపక్కల గ్రామీణ ప్రజలు తమ పిల్లల చదువుల కోసం వృత్తి వ్యాపారాల రీత్యా బద్వేల్ పట్టణానికి వచ్చి నివాసం ఉంటున్నారు దీంతో స్థలాల ధరలకు రెక్కలు వచ్చి డీకేటి భూములు కూడా లక్షల రూపాయలు పలుకుతున్నాయి ఈ క్రమంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో డీకేటి భూములకు నకిలీ పట్టాలు విక్రయించి భూముల వివాదాలకు తెర లేపారు భూమాఫియా గ్యాంగ్ బద్వేల్ లో ప్రభుత్వ స్థలాలను పేదల భూములను నకిలీ పట్టాలతో ఆక్రమించిన తీరు అప్పట్లో కడప జిల్లాలో కలకలం రేపింది ఈ వ్యవహారంలో కొందరు వైసీపీకి చెందిన నేతలు ప్రధానంగా బద్వేలు పట్టణంలో కీలకమైన ఎన్జీవో కాలనీలో నకిలీ పట్టాలు పుట్టించి కోట్ల రూపాయలు సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి బద్వేలు రెవెన్యూ డివిజన్ అయిన తర్వాత మొదటి ఆర్డిఓ ఆకుల వెంకటరమణ నకిలీ పట్టాలపై ఉక్కు పాదం మోపడంతో ఈ వ్యవహారం బయటికి వచ్చింది నకిలీ ఇంటి పట్టాల తయారీలో కీలక సూత్రధారులు పాత్రధారులపై మెరుపుదాడులు చేశారు చాలావరకు ఆధారాలు సేకరించి పోలీసులకు ఫిర్యాదు చేశారు అప్పట్లో పోలీస్ శాఖ కూడా హడావుడి చేసి 17 మందిపై కేసు నమోదు చేసింది ఈ 17 మందిలో కొందరు ఏ పాపం తెలియని వారు కూడా ఉన్నారు అయితే కొందరి మాత్రమే అరెస్ట్ చేశారు మరికొందరు వైసీపీకి చెందినవారు కావడంతో వారిపై ఎలాంటి కేసులు నమోదు చేయలేదు భూముల కబ్జాలు బయటికి తీసి నకిలీల గుట్టు రట్టు చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసిన తీరు అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది అప్పట్లో బద్వేలు భూముల దందాపై ఇటు పోలీస్ ఇటు రెవెన్యూ శాఖలు చేపట్టిన చర్యలపై ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి ఒక బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములు ఇంటి స్థలాలు కబ్జాలకు గురి అయినట్లు రెవెన్యూ పోలీస్ అధికారులు అంచనా వేశారు

**పెద్దల బండారం బయటపడలేదు**

నకిలీ పట్టాలతో భూముల ఆక్రమునకు సంబంధించి బద్వేల్ లో వైసీపీకి చెందిన పెద్దల
బండారం బయటపడుతుందని అందరూ ఎదురు చూశారు అయితే ఏమైందో ఏమోగానీ ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నకిలీ పట్టాల కేసు గప్చిప్ అయింది నకిలీ దందా నడిపే వారిపై మాత్రం చర్యలు తీసుకున్నారు తప్ప దందా వెనుక ఉన్న అసలు సూత్రధారులపై చర్యలు తీసుకోలేదు వారు ఎవరు అనే విషయాలపై ఆరా తీసి ఉంటే ఎన్నో విషయాలు వెలుగులోకి వస్తాయి ఇప్పటికైనా రెవెన్యూ పోలీస్ అధికారులు ఇలాంటి వారిపై ప్రత్యేక నిఘా పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది కాగా బద్వేల్ మండలం ఒక గ్రామానికి చెందిన మహిళా డాన్ బద్వేల్ పట్టణంలో ప్రభుత్వ ఇంటి స్థలాలు కబ్జా చేయడంలో నకిలీ ఇంటి పట్టాల తయారీలో చాలా కాలంగా కీలక పాత్ర పోషిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం ఇప్పటికీ అధికార పార్టీని అడ్డుపెట్టుకొని కబ్జాలు నకిలీ పట్టాలు తయారు చేయించడంలో మునిగి పోయినట్లు తెలిసింది నకిలీ పట్టాలు భూముల కబ్జాలపై పోలీసులు కేసు నమోదు చేసిన ఏడుగురి మాత్రమే అరెస్ట్ చేశారు మిగిలిన పదిమంది వైసిపి నాయకులు కవడంతో వారిపై కేసులు నమోదు చేసిన అరెస్ట్ చేయలేదు బద్వేలు పట్టణంలో గత 10 సంవత్సరాలుగా నకిలీ పట్టాలతో భూముల వివాదాలు జరుగుతూనే ఉన్నాయి ముఖ్యంగా వైసిపి ప్రభుత్వ హయాంలో ఇవి భరించలేనంత ఎక్కువయ్యాయి దీని వెనుక బద్వేలు నియోజకవర్గానికి చెందిన వైసిపి ముఖ్య నేతకు కావలసినవారు ఉండడంతోనే అప్పట్లో పోలీసులు రెవెన్యూ వారు ఈ కేసును పట్టించుకోలేదని విమర్శలు ఉన్నాయి

**కదలని డొంక**

ఏదైనా కేసులో చిన్న క్లూ దొరికితే చాలు దాన్ని శోధించి కలుగులో ఉన్న ఎలుకను పోలీసులు బయటికి తీసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి
కానీ బద్వేలు లో రెండు సంవత్సరాల క్రితం వెలుగు చూసిన నకిలీ పట్టాలకు సంబంధించిన కేసులో ఎస్సీ ఎస్టి బిసి కులాలకు చెందిన వారిని మాత్రమే అరెస్టు చూపించారు ప్రముఖుల పేర్లు బయటికి వచ్చినప్పటికీ వారి అక్రమాల వ్యవహారం బయటికి పొక్కనివ్వకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది రాష్ట్రంలో ప్రస్తుతం ప్రభుత్వం మారింది అధికారులు
మారారు ఇప్పటికైనా నకిలీ పట్టాల భూములు కబ్జాల కేసులను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని దీని వెనుక ఉన్న అసలు వ్యక్తులను బయటపెట్టాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు నకిలీ పట్టాల కేసు ప్రభుత్వ భూముల కబ్జాల విషయంలోనూ ఇప్పటికే బద్వేలు తెలుగుదేశం పార్టీ నాయకులు ముఖ్యమంత్రికి నివేదిక ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం.

## తోవి గ్రామం లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**కౌతాళం ఉదయం న్యూస్ ::**



కూటమి ప్రభుత్వము ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమం.రాష్ట్రములో ప్రతి అవ్వాతాతల పెద్దకొడుకుగా నేనున్న అని భరోసా ఇస్తూ ఎలక్షన్ ముందు హామీ ఇస్తూ,దేశములో ఎక్కడ లేని విధంగా మొదటి రోజే అర్హులైన వారికి అందిస్తూ అండగా ఉన్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం.అందులో భాగంగా నేడు కౌతాళం మండలం నందు తోవి గ్రామములో పింఛన్ల కార్యక్రమము గ్రామ నాయకులు సచివాలయం సిబ్బంది పాల్గొని పింఛన్ల పంపిణీ చేశారు.నాయకులు మాట్లాడుతూ . ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా అడుగులు వేస్తుందని, దీనిని ఓర్చుకోలేని ప్రతిపక్షం కావాలనే బురద చల్లే కార్యక్రమము చేపట్టిందని కూటమి ప్రభుత్వం రాష్ట్రములో అభివృద్ధి,సంక్షేమం అందించడానికే పనిచేస్తుందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో గ్రామ నాయకులు.శంకర్. సోమనాథ.గణేష్. అంజి నయ్య నారాయణ,విజయ్ సచివాలయం సిబ్బంది ఆంజనేయులు రాజకుమార్ పాల్గొన్నారు.

## మహారాష్ట్రకు రేవంత్.. భట్టికి జారండ్..!



**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న రెండు రాష్ట్రాల్లో స్టార్ క్యాంపెయినర్లుగా తెలంగాణ సీఎం, ఉప సీఎం లకు హైకమాండ్ బాధ్యతలు ఇచ్చింది. తెలంగాణతో సరిహద్దు పంచుకుంటున్న మహారాష్ట్ర ఎన్నికలకు రేవంత్ రెడ్డి స్టార్ క్యాంపెయినర్ గా వెళ్లనున్నారు. ఇప్పటికే అక్కడ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. ప్రచారం జోరందుకుంటోంది. త్వరలో రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఉండే అవకాశం ఉంది.తెలంగాణ నుంచి వెళ్లిన ముంబైలో స్థిరపడిన తెలంగాణవాసులు లక్షల్లో ఉంటారు. ఇతర ప్రాంతాల తెలుగువారు కూడా ఎక్కువే. ఇక నాందేడ్ తో పాటు హైదరాబాద్‌తో దగ్గరగా ఉండే ప్రాంతాల్లోనూ రేవంత్ ప్రచారం. చేసే అవకాశం ఉంది.కేసీఆర్ మహారాష్ట్రలో పార్టీ పెట్టి ఎంతో కొంత బలం చూపించాలనుకున్నది ఈ ప్రాంతాలపై నమ్మకంతోనే. కానీ ఆయనకు కాలం కలసి రాలేదు. తెలంగాణ, మహారాష్ట్రతో కలిపి యాభై లోక్ సభ సీట్లు సాధించాలనుకున్న ఆయన జీరో దగ్గరే ఆగిపోయారు. ఇప్పుడు తెలంగాణ నుంచే స్టార్ క్యాంపెయినర్‌గా రేవంత్ తమ పార్టీ విజయం కోసం మహారాష్ట్ర వెళ్తున్నారు.ప్రభుత్వంలో నెంబర్ టుగా ఉన్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు కూడా హైకమాండ్ ప్రాధాన్యం ఇస్తోంది, ఆయనకు జార?ండ్ బాధ్యతలు ఇచ్చారు. అక్కడ రెండు విడతల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే మొదటి విడత ప్రచారం ఊపందుకుంది. అందుకే బట్టి ఇప్పటికే అక్కడ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

## రాజకీయాలు వదిలేద్దామనుకున్నా కేటీఆర్..?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం**




రాజకీయాలు వదిలేద్దామనుకున్నా కేటీఆర్తన 18 ఏళ్ల రాజకీయ జీవితంలో కుటుంబ సభ్యులు, పిల్లలు సైతం ఇబ్బందులు పడ్డారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఒక దశలో రాజకీయాల నుంచి వైదొలగాలని అనుకున్నానని, అయితే పోరాడాలని నిర్ణయించుకుని నిలబడినట్లు చెప్పారు. ఎక్స్ లో నెటిజన్ల ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ.. ప్రస్తుత రాజకీయాలు ఏం బాలేవని అన్నారు. రాజకీయాల్లోకి కుటుంబ సభ్యుల్ని ఎందుకు లాగుతున్నారో అర్థం కావడం లేదన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఇలా చేయలేదని చెప్పారు.

# పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టండి.

**కమిషనర్ ఎన్.మౌర్య.**

**తిరుపతి నగరపాలక సంస్థ**



నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులు ఆదేశించారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని సీకాం కాలేజ్ సమీపం, లీలామహల్ జంక్షన్ లోని మస్టర్ గదుల వద్ద పారిశుద్ధ్య కార్మికుల హాజరు నమోదును శుక్రవారం తెల్లవారుజాము పరిశీలించారు. అనంతరం జీవకోన, సత్యనారాయణపురం కూడలి, అమెరికన్ బార్, చేపల మార్కెట్, పండ్ల వీధి, గాంధీ రోడ్డు తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను, గార్బేజ్ వలనరబుల్ పాయింట్స్ (జి.వి.పి.)ను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ సిబ్బంది అందరూ విధులకు హాజరయ్యేలా చూడాలని, అలా రాని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలోని ప్రధాన వీధుల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. అలాగే గార్బేజ్ వలనరబుల్ పాయింట్స్ (జి.వి.పి.) వద్ద చెత్త ను వాహనాలతో తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. ఇంటింటి వద్ద చెత్త సేకరణ ఒక క్రమ పద్ధతి నిర్దిష్ట సమయంలో జరిగేలా చూడాలని అన్నారు.
నైట్ స్విపింగ్ కూడా రెగ్యులర్ గా చేయాలని, నగరంలో ఎక్కడా చెత్త కనపడకుండా సిబ్బంది పనిచేయాలని అన్నారు. అలాగే రోడ్లలో ఉన్న గుంతలను వెంటనే పూడ్చేలా తగు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. మధుకుమార్, శానిటరీ సూపర్వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు..

## అన్నదాన భాగ్యం పూర్వజన్మ సుకృతం

**గుంటూరు,నవంబర్ 1**




అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములయ్యే అవకాశం కలగడం పూర్వజన్మ సుకృతమని జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు. పల్నాడు జిల్లా పెదకూరపాడులోని మునగోటి నారాయణ గృహంలో జరిగిన కార్యక్రమంలో మిగిలిన ఆహారాన్ని సేకరించి గుంటూరు ప్రభుత్వ వైద్యశాల సమీపంలో గురువారం రాత్రి జన చైతన్య సమితి ఆధ్వర్యంలో ఈఆహారాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ 50 కిలోమీటర్ల దూరం ఉన్న మిగిలిన ఆహారాన్ని వృధా చేయ కూడదని ఆహారం లేక ఎంతోమంది అలమటిస్తున్నారని అలాంటివారికి అన్నం పెట్టడంలో ఎంతో తృప్తి ఉంటుందని అందుకోసమే అర్ధరాత్రి ఏదైనా ఫంక్షన్లలో భోజనాలు మిగిలాయని సమాచారం తెలిసిన వెంటనే మా బృందం అక్కడికి వెళ్లి మిగిలిన భోజనాన్ని తీసుకువచ్చి పెట్టడం తనకెంతో సంతృప్తిని ఇస్తుందన్నారు.మనం చేసే మంచి వెనుక భగవంతుని ఆశీస్సులు ఉంటాయని అన్నారు.యువవాలంటీర్ గుడిపూడి విజయ్ కుమార్ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో మేము కూడా భాగస్వాములవ్వడం ఎంతో సంతోషంగా ఉందని ఇలాంటి కార్యక్రమాలకు తాము ఎప్పుడు ముందుంటామని అన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ అధినేత , మాజీ సీఎం కేసీఆర్ కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన రావుల చంద్రశేఖర్ రెడ్డి

**వనపర్తి**

దీపావళి పండుగ సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రం కి వెళ్లి బీఆర్ఎస్ పార్టీ అధినేత , మాజీ తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ను మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.



## దేశ సమగ్రత, ఐక్యతకు కృషిచేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ సంకల్పాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి.



ఇన్చార్జి జిల్లా కలెక్టర్ అదితిసింగ్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

ప్రజలందరూ ఐక్యమత్యాన్ని పాటించి దేశం మరింత అభివృద్ధి చెంది ప్రపం చంలో అగ్రస్థానంలో నిలిచేలా అందరూ పాటుపడాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ అదితిసింగ్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సంయుక్తంగా పేర్కొన్నారు.స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అలాగే జాతీయ సమైక్యత ( రన్ ఫర్ యూనిటీ)ని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ అదితిసింగ్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సంయుక్తంగా జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి జిల్లా కలెక్టర్ అతిథి సింగ్ మాట్లాడుతూ దేశ సమగ్రతను కాపాడిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఆయన సంకల్పాన్ని యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. భారతదేశాన్ని ఏకీకరణ చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించుకోవడం జరుగుతోందని చెప్పారు. విభిన్న సంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లు అయిన భారతదేశంలో అందరూ ముఖ్యంగా యువత ఐకమత్యం పాటించి మరింత అభివృద్ధి చెంది ప్రపంచంలో అగ్రస్థానం లో పిలిచేలా కలిసికట్టుగా పాటుపడాలన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ పలు ఉద్యమాలలో ప్రముఖ పాత్ర వహించారన్నారు. ఆయన భారతదేశానికి చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం 1991లో భారతరత్న బిరుదు ఇచ్చి సత్కరించారన్నారు. భారత దేశపు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క జన్మదినోత్సవాన్ని రాష్ట్రీయ యుక్త దివాస్ సందర్భంగా" రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ తొలుత జాతీయ ఐక్యతా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ రోజు మనం ఒకరితో ఒకరు కలిసి "ఏక్తా దివస్" లేదా జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని జరుపుకుంటున్నందుకు సంతోషిస్తున్నాన్నారు. ఈ రోజు మనం భారతదేశం కోసం అమోఘ సేవలందించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం వారిచ్చిన ఐక్యత స్ఫూర్తిని గౌరవిస్తామన్నారు. అక్టోబర్ 31న జరుపుకునే ఆయన జయంతి మనకు దేశం పట్ల ఒకతత్వం, సమగ్రత, ఐక్యత అంటే ఏమిటో గుర్తుచేస్తుందన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ అసాధారణ ధైర్యం, జ్ఞానం మరియు దృఢ సంకల్పంతో గల మహానుభావుడు. 1875లో జన్మించిన ఆయన భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ నేతగా ఎదిగి, స్వాతంత్ర్యం అనంతరం ఆధునిక భారత రూపురేఖలను రూపొందించడంలో కీలకపాత్ర వహించారని అన్నారు. స్వతంత్ర్యం తర్వాత, 562 రాచరికాలను భారతదేశంలో విలీనం చేయాల్సిన భారీ సవాలు ఎదురైందని, ఈ పనిని సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయతతో కూడిన వ్యూహాత్మక దౌత్యం
ద్వారా విజయవంతంగా పూర్తిచేశారని చెప్పారు. ఈ విజయకేతనం మహోన్నతమైనదని, సర్దార్ వల్లభాయ్ పటేల్ ధైర్యం లేకపోతే, మనం ఈ రోజు చూడగలిగే భారతదేశ పటం చాలా వేరుగా ఉండేదని అన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## బయలు వీరభద్రస్వామివారి విశేషపూజలు

ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం



గురువారం రోజు మధ్యాహ్నానికి అమావాస్య ఘడియలు రావడంతో గురువారం రోజు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి దేవస్థానం విశేషపూజలను నిర్వహిస్తున్నది .ప్రతీ మంగళవారం, అమావాస్య రోజులలో ఈ విశేషార్చనను జరిపించడం జరుగుతోంది.కాగా అమావాస్య రోజున భక్తులు కూడా పరోక్షసేవగా ఈ అర్చనను జరిపించుకునే అవకాశం కల్పించబడింది. గురువారం రోజు పరోక్షసేవ ద్వారా 24 మంది భక్తులు ఈ విశేషపూజలను జరిపించుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల నుండేకాకుండా తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అస్సాం, పంజాబ్ తదితర ప్రాంతాల నుండి కూడా భక్తులు ఈ పూజలను జరిపించుకుంటున్నారు. కాగా ఈ పూజాదికాల కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజను నిర్వహించబడుతుంది. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదనం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో వీరభద్రస్వామివారికి అభిషేకం జరిపించబడుతుంది.

ఈ స్వామి ఆరాధన వలన గ్రహదోషాలు నివారించబడుతాయని, అరిష్టాలన్నీ తొలగి పోతాయని, ఎంతటి క్లిష్ట సమస్యలైనా పరిష్కరించబడతాయని, ప్రమాదాలు నివారించబడతాయని, పర్వకార్యాను కూలత లభిస్తుందని, అభీష్టాలు సిద్ధిస్తాయని పండితులు పేర్కొంటున్నారు. కాగా ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతుంది. సేవాకర్తలేకాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైలటి.వి యూ ట్యూబ్ ద్వారా వీక్షించే అవకాశం కల్పించబడుతుంది. ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నంబర్లు 83339 01351 / 52 / 53 / లను సంప్రదించవచ్చును

# హుస్నాబాద్ డివిజన్ పోలీస్ అధికారులతో నిర్వహించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



గంజాయి ఇతర మత్తుపదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలి
మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలి.
ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలి
నీతి నిజాయితీగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలి
పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. ప్రతి అధికారి నీతి నిజాయితీగా విధులు నిర్వహించే ప్రజల మన్ననలు పొందాలని సూచించారు, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలి, విసబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలి, ప్రతిరోజు ఉదయం సాయంత్రం మరియు సంతలు జరిగే రోజున తప్పకుండా యూనిఫాంలో ప్రజలకు కనబడాలి, ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలి, హుస్నాబాద్ పట్టణం చేర్యాల పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళల పిల్లల రక్షణకు షీ టీమ్స్ ప్రోగ్రాంలో అధికారులు తప్పకుండా పాల్గొని అవగాహన కల్పించాలని తెలిపారు. విపిఓ వ్యవస్థను మెరుగుపరచాలి వారంలో మూడు నాలుగు సార్లు గ్రామాలను సందర్శించే విధంగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ రెడీ చేసుకోవాలని సూచించారు. బెల్ట్ షాపులపై నిఘా పెంచాలి, పోక్సో క్రైమ్ అగ్నెస్ట్ ఉమెన్ కేసులలో సత్వరమే స్పందించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. కమ్యూనిటీ పోలీస్ సింగ్ లో భాగంగా ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ప్రతిరోజు మానిటర్ చేసి పనిచేయని సీసీ కెమెరాలు వారం రోజులలో రిపేర్ చేయించాలని సూచించారు.
సిసిటిఎన్ఎస్ లో ఏ రోజు డాటా ఆరోజు అప్లోడ్ చేయాలని పెండింగ్ పెట్టవద్దని సూచించారు. తరచుగా బెల్ట్ షాప్ నిర్వహించే వారిని బైండోవర్ చేయాలని సూచించారు. నేరాలు, రోడ్డు ప్రమాదాలు, జరుగు ప్రదేశాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వాటిపై నిఘా పెట్టి సహమూలంగా నిర్మూలించాలని సూచించారు. బ్లాక్ స్పోర్ట్స్ హాట్స్పాట్ ను తరచుగా సందర్శించాలని తెలిపారు. నిజాయితీగా విధులు నిర్వహించని అధికారులపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.
ఈ సమావేశంలో హుస్నాబాద్ ఎసిపి సతీష్, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, చేర్యాల సిఐ శ్రీను, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్ఐలు మహేష్, రాజు, విజయ్ భాస్కర్, షేక్ మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటపై గడ్డి మందు పిచికారి

### పోలీసులకు ఫిర్యాదు చేసిన రైతు...

రుద్రవరం, ఉదయం న్యూస్





మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామ పొలిమేరలో కొందరు వ్యక్తులు వరి పంటపై గడ్డి మందు పిచికారి చేయడంతో రెండు ఎకరాలలో వరి పంట నష్టం నష్టం వాటిల్లింది. దీంతో రైతు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు రైతు బంధువులు తెలిపారు. రైతు బంధువులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన సర్వడు అనే రైతు సర్వేనెంబర్ 557, 559 లో రెండు ఎకరాల సాగు భూమిలో వరి పంట సాగు చేశాడన్నారు. వరి పంట బాగా పండి అధిక దిగుబడి వచ్చే పరిస్థితి కనపడుతుండడంతో గిట్టని కొందరు వ్యక్తులు పంటలు నష్టం చేయాలని కంకణం కట్టుకొని గత రెండు రోజుల క్రితం వరి పంటపై గడ్డి మందు పిచికారి చేశారని తెలిపారు. పంట సాగు చేసేందుకు వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టాడని, ప్రస్తుతం పంట కోత దశలో ఉందని దిగుబడి బాగా వచ్చే అవకాశం ఉందని ఈ తరుణంలో తన నష్టపరచాలని దురుద్దేశంతో కావాలనే కొందరు వ్యక్తులు పంట దెబ్బతినేలా గడ్డి మందు పిచికారి చేశారని బాధిత రైతు బంధువులు వాపోయారు. పంట నష్టం చేసిన వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని బాధిత రైతు బంధువులు తెలిపారు.

## ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఆద్యుడు శ్రీ పొట్టి శ్రీరాములు

ఉదయం న్యూస్ చాగలమర్రి



అజీమ్ బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు గారి చిత్ర పటానికి పూల మాలతో పాఠశాల కరస్పాండెంట్ ఎం ఎస్ అన్సర్ బాషా ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, తెలుగు ప్రజలందరూ ఒకే రాష్ట్రంగా ఉండాలనే బలమైన కోరికకు అనుగుణంగా 1956 నవంబర్ 1 వ తేదీన మొట్ట మొదటి సారిగా భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. పొట్టి శ్రీరాములు గారి త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకుని నవ్యాంధ్ర పునర్నిర్మాణానికి మనమందరం నడుం బిగించాలని విద్యార్థులకు తెలపడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, రాష్ట్ర అవతరణ దినోత్సవం కేవలం గతానికి సంబంధించిన వేడుక మాత్రమే కాదు, ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రజలందరి, మంచి భవిష్యత్తును రూపొందించే నిబద్ధత కావాలని ఆయన తెలిపారు. అదే విధంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు మాట్లాడుతూ "పట్టుమని పది మంది పొట్టి శ్రీరాములు వంటి మహా వ్యక్తులు ఉంటే, మన పవిత్ర భారత దేశానికి ఒక్క సంవత్సరంలోనే స్వాతంత్ర్యం తెచ్చి పెట్టగలరు అని గాంధీజీ గారు తెలపడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు గురించి మరియు ఆంధ్ర రాష్ట్ర అవతరణ ప్రాముఖ్యతను గురించి ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులకు వివరించడం జరిగింది.

## యోగానంద లక్ష్మి నరసింహ స్వామికి అభిషేకము విశేష పూజా నిర్వహణ

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



నవంబరు ఒకటో తేదీ శుక్రవారం దీపావళి అమావాస్య మరియు నరసింహస్వామి జన్మదినం స్వాతి నక్షత్రం సందర్భంగా ఆళ్లగడ్డ దగ్గర పెద్ద కందుకూరు గ్రామంలో వెలసిన శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి సన్నిధిలో ఉదయము అర్ర వినయ్ కుమార్,శ్రీమతి భార్గవి లత వారి కుమారుని పుట్టినరోజు సందర్భంగా స్వామివారికి అభిషేకము మరియు విశేష పూల అలంకరణ మరియు విశేష పూజలు జరిగినవి మధ్యాహ్నం ఒంటిగంటకు అన్న ప్రసాద వితరణ వారి చేతుల మీదుగా జరిగినది. శ్రీరామ దండు భజన సంఘం ( పుల్లయ్య) భజన బృందం చే భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



ఆళ్లగడ్డ పట్టణంలో శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసవి సేవాదల్ అధ్యక్షుడు పలుకూరు సురేష్ బాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు 52 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసి అమర జీవిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు టంగుటూరి ప్రసాద్, బైసాని రవి, గుండా రవి తో పాటు మండి మర్చంట్స్ క్లాత్ మర్చంట్స్ డీలర్స్ అసోసియేషన్, అవొపా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నవంబరు 2 నుంచి కార్తికమాసోత్సవాలు

**నవంబరు 2 నుంచి డిసెంబరు 1 వరకు కార్తీకమాసోత్సవాలు**

**కార్తీకమాసమంతా భక్తులరద్దీ కారణంగా గర్భాలయ అభిషేకాలు పూర్తిగా నిలుపుదల**

**రద్దీరోజులలో సామూహిక ఆర్జిత అభిషేకాలు నిలుపుదల**

**సాధారణ రోజులలో నిర్దిష్ట వేళలో మూడు విడతలుగా సామూహిక ఆర్జిత అభిషేకాలు**

**సాధారణ రోజులలో నిర్దిష్టవేళలో మూడు విడతలుగా స్వామివారి స్పర్శదర్శనానికి అవకాశం**

**స్పర్శదర్శనం,ఇతర ఆర్జితసేవల టికెట్లు ఆన్లైన్లోలో అందుబాటు**

ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం




నేటి నుంచి 02.11.2024 కార్తీకమాసోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ కార్తీకమాసోత్సవాల నిర్వహణకు వివిధ ఏర్పాట్లు చేయబడ్డాయి.
భక్తులకు వసతి,మంచినీటి సరఫరా, సౌకర్యవంతమైన దర్శనం, ప్రసాదాల విక్రయం, అన్నప్రసాదాల వితరణ, పారిశుద్ధ్యం, కార్తీకసోమవారాలలో లక్షదీపోత్సవం, పుష్కరిణి హారతి, నవంబరు 15వ తేదీ కార్తీక పౌర్ణమి రోజున పుణ్యనదీహారతి, జ్వాలాతోరణం మరియు లక్షదీపోత్సవం, పుష్కరిణి హారతి మొదలైన కార్యక్రమాలకు సంబంధించి పలు ఏర్పాట్లు చేయబడ్డాయి.
దర్శన ఏర్పాట్లు:
కార్తీకమాస పర్వదినాలు మరియు సెలవు రోజులలో భక్తుల సంఖ్య అధికంగా ఉండే అవకాశం ఉంది. కావున భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు వీలుగా కార్తీకమాసమంతా కూడా గర్భాలయ ఆర్జిత అభిషేకములు పూర్తిగా నిలుపుదల చేయబడ్డాయి.అదేవిధంగా కార్తీకమాస రద్దీరోజులలో అనగా శని, ఆది, సోమవారాలు శుద్ధఏకాదశి, కార్తీక పూర్ణిమ మొదలైన రోజులు (కార్తీకమాసములో మొత్తం 16 రోజులు) స్వామివారి స్పర్శదర్శనం పూర్తిగా నిలుపుదల చేయబడింది. అదేవిధంగా ఈ రద్దీరోజులలో సామూహిక ఆర్జిత అభిషేకాలను కూడా నిలుపుదల చేయడం జరిగినది.
ఇక కార్తికమాస సాధారణ రోజులలో రోజుకు మూడు విడతలుగా స్పర్శదర్శనం, మూడవిడతలుగా సామూహిక ఆర్జిత అభిషేకాలకు అవకాశం కల్పించబడుతుంది.
కాగా భక్తులు స్పర్శదర్శనం టికెట్లను, ఆర్జిత అభిషేకాల టికెట్లను ఆన్లైన్లో మాత్రమే పొందవలసివుంటుంది.
ఇప్పటికే నవంబరు నెల టికెట్ల కోటాను దేవస్థానం వెబ్సైట్ నందు అందుబాటులో ఉంచడం జరిగింది.
టికెట్ల లభ్యతను బట్టి ప్రారంభ సమయానికి కంటే ఒక గంట ముందు వరకు కూడా భక్తులు. ఆన్లైన్ ద్వారా టికెట్లను పొందే అవకాశం కల్పించబడింది. దేవస్థానం వెబ్సైట్ - '%షషఇ.ఒతీఱఏఱఅశ్రీఖఒవజ-ఖర్ష్టఘఖఎ.శీతీస్ర%' ద్వారా ఆయా టికెట్లను ముందస్తుగా పొందవచ్చు.
అదేవిధంగా గూగుల్ స్టోరు నందు "%ఒతీఱఏఱఅశ్రీఖ ఒవజ-ఖర్ష్టఘఖఎ%" మొబైల్ యాప్ను డౌన్లోడ్ చేసుకొని కూడా టికెట్లను పొందవచ్చు.
శీఘ్రదర్శనం - అతిశీఘ్రదర్శనం టికెట్లు:
రూ. 150/-ల రుసుముతో గల శీఘ్రదర్శనం (శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే) మరియు రూ. 300/-ల రుసుముతో గల అతిశీఘ్రదర్శనం టికెట్లను ( శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే) ఆన్లైన్ పాటు కరెంట్ బుకింగ్ ద్వారా కూడా పొందవచ్చు.
కార్తీకమాసంలో ఉచిత స్పర్శదర్శనం తాత్కాలికంగా రద్దు చేయబడింది.
ఇతర ఆర్జితసేవలు:
అలాగే కార్తీకమాసంలో శని, ఆది, సోమవారాలు, కార్తీకశుద్ధ ఏకాదశి మరియు కార్తీకపౌర్ణమి రోజులలో అమ్మవారి అంతరాలయంలో జరుపబడే కుంకుమార్చనను (రూ.1,000/-ల టికెట్టు) వేదాశీర్వచన మండపంలో జరిపించుకోవచ్చు. అమ్మవారి ఆలయంలో నిర్వహించు రూ.500/-ల కుంకుమార్చన టికెట్టును పై రోజులలో నిలుపుదల చేయడమైనది.ఇతర గణపతి హెూమం, రుద్రహెూమం, మహామృత్యుంజయ హెూమం, చండీహెూమం, శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం, శ్రీస్వామిఅమ్మవార్ల కల్యాణోత్సవం మొదలైన ఆర్జితసేవలు యథావిధిగా జరుగుతాయి. భక్తుల సౌకర్యార్థమై రద్దీ రోజులలో రుద్రహెూమం, మృత్యుంజయహెూమం రెండు విడుతలుగా జరుపబడుతాయి.
అన్నప్రసాదాల వితరణ :
భక్తులకు అన్నదాన భవనములో ఉదయం 10.30 నుండి అన్నప్రసాదాల వితరణ చేయబడుతాయి. సాయంత్రం గం. 7.00 నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయబడుతుంది.
క్యూకాంప్లెక్స్ లో దర్శనానికి వేచి ఉండే భక్తులకు మంచినీరు, బిస్కెట్లు, అల్పాహారం అందజేయబడుతాయి.
పాతాళగంగవద్ద ఏర్పాట్లు
కార్తీకమాసములో భక్తులు పుణ్యస్నానాలకు ప్రాధాన్యత ఇస్తున్న కారణంగా పాతాళగంగ వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయి. పాతాళగంగవద్ద శౌచాలయాల నిర్వహణ, పారిశుద్ధ్యం నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతోంది.
కేశఖండనశాలలో ఏర్పాట్లు
భక్తులు తలనీలాలు సమర్పించుకునేందుకు కేశఖండనశాలలో ఆయా ఏర్పాట్లు చేయబడ్డాయి.
సూచిక బోర్డుల ఏర్పాట్లు :
భక్తులు సమాచారం తెలుసుకునేందుకు వీలుగా పలుచోట్ల మరిన్ని సూచికబోర్డులు ఏర్పాటు చేయబడ్డాయి.

# నకిలీ ఎరువుల అమ్మిన వారిపై కఠిన చర్యలు తప్పవు

**మండల వ్యవసాయ అధికారి వెంకట్రాముడు**

పత్తికొండ నూర్(ఉదయం న్యూస్)




నకిలీ ఎరువుల అమ్మిన వారిపై కఠిన చర్యలు తప్పవు మండల వ్యవసాయ అధికారి వెంకట్రాముడు పేర్కొన్నారు పత్తికొండ పట్టణంలో రైతు వడ్డే నాగరాజు నకిలీ ఎరువులు అమ్మకంపై ఫిర్యాదు మేరకు మండల వ్యవసాయ అధికారి వారు పత్తికొండలో గల మురళి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ( ఎరువులు మరియు పురుగుమందులు ) దుకాణం పై తనిఖీలు నిర్వహించడం జరిగింది రైతు ఫిర్యాదు మేరకు ఎరువుల దుకాణంలో గల 5 లక్షల 53000 వేల రూపాయల (5,53000/-)నగదు విలువ గల ఎరువుల అమ్మకాలపై నిలుపుదల సర్టిఫికేట్ జారీ చేయడం జరిగింది స్టాప్ సేల్స్ ప్రతి ఎరువుల దుకాణం నందు ధరల పట్టిక స్టాక్ బోర్డు నందు ప్రతిరోజు ధరల వివరాలు పొందుపరిచి ఉంచాలని చెప్పడం జరిగింది ఎరువులు మరియు పురుగు మందులు మరియు విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే అమ్మ వలసిందిగా తెలియజేయడం జరిగింది ఎవరైనా అధిక ధరలకు అమ్మిన ఎవరైనా రైతులు సమాచార నిమిత్తం తెలిసిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడును కావున ప్రతి ఒక్కరు ఎరువులు మరియు పురుగు మందుల అమ్మకం ప్యాకెట్ల పై ఉన్న ఎమ్మార్పీ ధరలకే అమ్మ వలసిందిగా తెలియజేయడమైనది ఎవరైనా రైతులు బిల్లు లేకుండా ఎరువులు మరియు పురుగు మందులు షాపులో కొనుగోలు చేస్తే వారిపై రాతపూర్వకంగా కంప్లైంట్ ఇస్తే ఖచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పడం జరిగింది కావున ఎరువులు పురుగుమందులు మరియు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు అమ్మిన వారి దగ్గర నుంచి రైతులు కచ్చితంగా రసీదు పొందవలెను అని చెప్పడం జరిగింది ఎరువులు మరియు పురుగుమందులు విత్తనాలు కొన్నటువంటి రసీదులను పంట అయిపోయే వరకు జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించడం జరిగింది నకలి ఎరువుల అమ్మినట్టు రుజువైతే వారి లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫిర్యాదు చేసిన రైతు వడ్డే నాగరాజు వ్యవసాయ విస్తరణ అధికారి రియాజ్ భాష,శ్రీనాథ్ పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై వైయస్సార్సీపి పోరుబాట

**-త్వరలో అధినేత కార్యాచరణ**

**-మాజీ డిప్యూటీ సీఎం, తాడేపల్లిగూడెం**

**అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి "కొట్టు"**

**ఉదయం న్యూస్ పశ్చిమ గోదావరి తాడేపల్లిగూడెం,నవంబర్ 01:**



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, పాలనలో వైఫల్యాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరుబాట పట్టనుందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఇన్చార్జి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. పోరుబాటకు సంబంధించి పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కార్యాచరణ రూపొందించనున్నారని పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు కావస్తున్న నేటికీ ఎటువంటి సంక్షేమం, అభివృద్ధి లేదని ధ్వజమెత్తారు. కేవలం మాయ మాటలు, మోసకారి విధానాలతో గారడీ చేయడం తప్ప ముఖ్య మంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్ర ప్రజలకు వరగబెట్టిందేమీ లేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు 59 వేల కోట్ల రూపాయలు అప్పులు చేసిందని, ఆ డబ్బులతో ఏమి చేసిందో కూడా తెలియని అయోమయ పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండగా నీరు చెట్టు పేరుతో ఆ పార్టీ నాయకులు కొన్ని వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. ఆ తర్వాత వచ్చిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నీరు చెట్టు పనుల్లో అవినీతిని గుర్తించి బిల్లులను ఆపివేసింది అన్నారు. అయితే 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలకు పాత బిల్లులు చెల్లించడానికి అప్పులు తెచ్చి రాష్ట్ర ప్రజలపై ఆర్థిక భారం మోపుతున్నారు అన్నారు. ఈ ప్రభుత్వం నిర్వాకంతో అన్ని ధరలు పెరిగి మధ్యతరగతి కుటుంబీకులు కనీసం దీపావళి పండుగ కూడా చేసుకోలేకపోయారని పేర్కొన్నారు. గ్యాస్, పెట్రోలు, వంట నూనెలు, పప్పు దినుసులు చివరకు ఉల్లిపాయల ధరలు సైతం విపరీతంగా పెరిగిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వైయస్సార్సీపి ప్రభుత్వం లో ధరలు పెరిగాయని బాదుడే బాదుడు అనే కార్యక్రమాన్ని నిర్వహించిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ఏమైనా ధరలు తగ్గాయా అని కొట్టు నిలదీశారు. నాడు బాదుడే బాదుడు అన్న తెలుగు తమ్ముళ్లు నేడు ఏమంటారు అని ప్రశ్నించారు. పేద ప్రజలకు ఆరోగ్యాన్ని అందించే ఆరోగ్య శ్రీ ని సైతం ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి నీరు గార్చిందన్నారు. చివరకు 108 వాహనాలు కూడా ఆగిపోయాయని ఉదహరించారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల లోపే కరెంటు చార్జీలను పెంచి రాష్ట్ర ప్రజల పై 6,800 కోట్ల రూపాయల ఆర్థిక భారాన్ని మోపారని విరుచుకుపడ్డారు. ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న ఇసుక, మద్యం విధానాలు అసంబద్ధమైనవిగా ఉన్నాయన్నారు. వేల రూపాయలు వసూలు చేస్తూ ఉచిత ఇసుక అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలను నిలువునా మోసం చేస్తున్నారని విమర్శించారు. మద్యం దుకాణాల వద్ద విచ్చలవిడిగా అమ్మకాలు, మద్యం సేవించడం వంటివి జరుగుతున్నాయన్నారు. గ్రామ గ్రామానికి వార్డు వార్డుకు బెల్టు షాపులు పెట్టి ఈ ప్రభుత్వం మద్యాన్ని ఏరులై పారిస్తుందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైసిపి ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోయే నాటికి రాష్ట్రవ్యాప్తంగా 80 లక్షల టన్నులు ఇసుక ర్యాంపులు, స్టాక్ యార్డులలో నిలవ పెడితే అధికారంలోకి రాగానే కూటమి నాయకులు దానిని దిగమింగేసారని ఆరోపించారు. ప్రస్తుతం ఇసుక అందుబాటులో లేక భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయి పనులు లేక పస్తులు ఉంటున్నారని వాపోయారు. వైయస్సార్సీపి ప్రభుత్వం అధికారంలో ఉండగా 46 వేల బెల్ట్ షాపులు రద్దు చేయడమే కాకుండా, క్రమేపి మద్యం దుకాణాల సంఖ్యను తగ్గించిందని గుర్తు చేశారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో మద్యం దుకాణాలను పెంచడమే కాకుండా, బెల్ట్ షాపులకు వేలం పెట్టే దుస్థితికి పరిపాలన దిగజారిపోయిందన్నారు. దగా కోరు చంద్రబాబుకు డైవర్షన్ పాలిటిక్స్ వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. వందరోజుల పాలనపై ప్రజలంతా అసంతృప్తిగా ఉండటంతో తిరుపతి లడ్డు, బుడమేరు వరదలు, వైయస్ కుటుంబ ఆస్తుల తగాదా అంటూ ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు చంద్రబాబు కుట్ర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఓటు వేసిన ప్రజలే నేడు పశ్చాత్తాపానికి గురై, కూటమికి ఎందుకు ఓట్లు వేసామా అని బాధపడుతున్నారన్నారు. కేవలం ఐదు నెలలు తిరగకుండానే ఈ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయింది అన్నారు. సీఎం సహాయ నిధికి ఇచ్చే విరాళాలు పే ఆర్డర్ రూపంలో ఇవ్వాలి తప్ప నగదు రూపంలో ఇవ్వకూడదని తెలిపారు. కానీ బుడమేరు వరదలు పేరు చెప్పి కూటమి నాయకులు నిబంధనలకు విరుద్ధంగా లెక్క పత్రం లేకుండా కొన్ని వందల కోట్ల రూపాయలు విరాళాలు సేకరించి అనుమానాలకు తావిచ్చారన్నారు. వరదల సమయంలో కేవలం భోజనాలకే 368 కోట్ల రూపాయలు ఖర్చయిందని, వాటర్ బాటిల్స్ నిమిత్తం 26.85 కోట్లు ఖర్చు అయిందని ప్రభుత్వం చెబుతున్న లెక్కలు చూస్తుంటే ఎంత పెద్ద ఎత్తున ప్రభుత్వ ధనం కాజేసారో అర్థం అవుతుందన్నారు. 45.72 మీటర్లు ఉండవలసిన పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41.15 మీటర్లకు పరిమితం చేసి రాష్ట్ర ప్రయోజనాలకు ఈ ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందన్నారు. దీనివలన ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 196.6 టిఎంసిల నుంచి 115 టీఎంసీలకు తగ్గిపోతుందన్నారు. టీటీడీ చైర్మన్ పదవి అర్హత లేని వ్యక్తి కి కట్టబెట్టారని తప్పు పట్టారు. ఈ విధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అడుగడుగునా అనేక తప్పులు చేస్తూ ప్రజలను నిలువునా మోసం చేస్తుందన్నారు. ఈ ప్రభుత్వ వైఫల్యాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరు బాట పట్టబోతుందని ప్రకటించారు. పార్టీ అధినేత కార్యాచరణ రూపొందిస్తున్నారని, త్వరలోనే ప్రకటిస్తారని మాజీ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో వైస్ ఎంపీపీలు కట్టా రంగబాబు, సుర్పని రామకృష్ణ, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు ముప్పిడి సంపత్ కుమార్, కర్రి భాస్కరరావు, కొలుకులూరి ధర్మరాజు, కైగాల శ్రీనివాసరావు, గుండుమోగుల సాంబయ్య, జడ్డు హరిబాబు, మానికొండ వెంకటేశ్వరరావు, చిటికన ప్రసాద్, జామి కృష్ణ, గార్లపాటి వీరకుమార్, ములకాల రాంబాబు, పోలుమోను శ్రీనివాసరావు, బొద్దాని శ్రీనివాస్, బందారు నాగు, చామన సూర్యచంద్రరావు, కోడే శ్రీను, వట్టి బుజ్జి, కట్టా నాగరాజు, బోలెమ్ రమణ, కర్నాటి కన్నయ్య, అడపా శేషు, గోక వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ పొట్ల ఏడుకొండలు, సర్పంచ్ గేదెల శివకుమార్, కొలుపూరి శివకిరణ్, చల్లా లింగమూర్తి, కనుపూరి ఉదయభాస్కర్, పాల్గొన్నారు.

# పేదల జీవితంలో..వెలుగులు




**ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేసిన ఘనత సీఎం చంద్రబాబుదే**

**జిల్లాలో 4 లక్షల 72 వేల 851 మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు**

**ఓర్వకల్లు పారిశ్రామిక వాడ అభివృద్ధికి.. 2.800 కోట్లు మంజూరు**

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్**

**కర్నూలు: ఉదయం న్యూస్**

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు దీపం-2 పథకం ద్వారా పేదల జీవితంలో వెలుగులు నింపుతున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో దీపం పథకం-2 (ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా దీపం-2 పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు. సంక్షేమమే కాకుండా ఎన్నో అభివృద్ధి పనులు కూడా చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు, పెట్టుబడులే లక్ష్యంగా మానవ వనరుల అభివృద్ధి ,ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖల మంత్రి వర్యులు నారా లోకేష్ అమెరికా పర్యటనలో వివిధ సంస్థలు, ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారన్నారు.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు సెలవు రోజు అని కూడా లేకుండా ప్రజా ప్రతినిధులు అందరూ ప్రతిరోజూ చాలా కష్టపడుతున్నామన్నారు..

**ఓర్వకల్లు అభివృద్ధికి రూ.2,800 కోట్లు మంజూరు**

జిల్లాలో ఓర్వకల్లు పారిశ్రామిక వాడ అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో 2 వేల 800 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయన్నారు. పరిశ్రమల ఏర్పాటు వల్ల నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలిగి వేల కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన నూతన ఇండస్ట్రియల్ పాలసీ మిగతా రాష్ట్రాలతో పోలిస్తే బాగుందని ఇతర రాష్ట్రాల వారు కూడా ప్రశంసిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. అనంతరం ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా ప్రతి ఇంట్లో వెలుగులు నింపలనే ఉద్దేశ్యంతో దీపం %-% 2 పథకం ద్వారా లబ్దిదారులకు సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తున్నారన్నారు ..రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశారన్నారు.

**48 గంటల్లోపు మొత్తం నగదు అందజేత : జేసీ డా.బి.నవ్య**

ఆ తరువాత జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ కట్టెల పొయ్యిలో వంట చేసే మహిళల ఆరోగ్యం బాగుండాలనే సీఎం చంద్రబాబు నాయుడు దీపం%-%2 పథకాన్ని ప్రారంభించాడని, అర్హులైన కుటుంబాలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు. అక్టోబరు 29 నుంచి బుకింగ్ చేసుకున్న వారికి 31వ తేదీన దీపావళి పండగ సంద్బంగా అందజేశామన్నారు. నగదును 24-48 గంటలల్లోపు చెల్లించిన మొత్తాన్ని ఆధార్ కార్డు తో అనుసంధానం చేసిన బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా సంవత్సరంలోని నాలుగు నెలలను ఒక్కొక్క బ్లాక్ గా (ఏప్రిల్ నుంచి జూలై వరకు 1 బ్లాక్, ఆగస్టు నుంచి నవంబరు వరకు 1 బ్లాక్, డిసెంబరు నుంచి మార్చి నెల వరకు 1 బ్లాక్) గా విభజించడం జరిగిందని ఇప్పుడు ఉన్న బ్లాక్ ప్రకారం మార్చి 31వ తేది వరకు ఉచిత గ్యాస్ సిలిండర్ ను బుక్ చేసుకునే అవకాశం ఉంటుంది కావున లబ్ధిదారులు కంగారు పడకుండా గ్యాస్ ఏజెన్సీల వద్ద ఇబ్బందులు పడకుండా బుక్ చేసుకోవాలన్నారు అదే విధంగా ఎటువంటి సమస్యలు ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 1967 కు ఫోన్ చేసి ఏమైనా సమస్యలు ఉంటే రిజిస్టర్ చేసుకోవచ్చు అని వారి అభ్యర్థనలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. మహిళలు అందరూ ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ ను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకం ద్వారా వచ్చే గ్యాస్ సిలిండర్ ను ఇతరులకు ఇవ్వకుండా మహిళలు వారి సొంత అవసరాలకు మాత్రమే ఉపయోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.

# వృద్ధులు, వికలాంగులు ఇబ్బంది పడకుండా పించన్ల పంపిణీ

**ఎంపీడీవో ఎం విశ్వనాథ్**

**ఉదయం న్యూస్ పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం, నవంబర్ 1,**



వృద్ధులు, వికలాంగులు ఇబ్బంది పడకుండా వారి ఇళ్ల వద్దే పించన్లు అందించే బాధ్యత ప్రతీ ఉద్యోగి తీసుకోవాలని ఎంపీడీవో విశ్వనాద్ పేర్కొన్నారు. మండలలోని పడాలలో పించన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఆయన పర్యవేక్షించారు. ఈ సం దర్భంగా పించన్ల పంపిణీ సమయంలో సర్వర్ సమస్య వల్ల కొంత ఆలస్యం అయినా వెంటనే రాష్ట్ర కోఆర్డినేటర్ చర్చించి సమస్య లేకుండా పించన్ల పంపిణీ చేయించారు. మండలంలోని మోదుగగుంట, కొంద్రుప్రోలు గ్రామాల్లో పించన్ల పంపిణీని ఈవోపీఆర్డీ ఎం వెంకటేష్ పించన్ల పంపిణీ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో 'కార్యదర్శి కె. శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటీయూసీ105వ ఆవిర్భావం దినోత్సవం

**ఉదయం న్యూస్: దేవనకొండ నవంబర్ 1**



కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక సంఘం ఏఐటీయూసీ అని ఏఐటీయూసీ జిల్లా నాయకులు నరసరావు కొనియాడారు.గురువారం ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో దేవనకొండ క్రాస్ రోడ్ టర్నింగ్ నందు గల ఎఐటియుసి కార్యాలయం ముందు ఆటో యూనియన్ నాయకులు రాఘవేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో. ఏఐటీయూసీ జెండాను హమాలి యూనియన్ సీనియర్ నాయకుడు దస్తగిరి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎమ్.నరసరావు మాట్లాడుతూ.. అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) మన భారతదేశంలో మొట్టమొదటి కేంద్ర కార్మిక సంఘం అని పేర్కొన్నారు. 1920 అక్టోబర్ 31న దేశ వాణిజ్య రాజధాని ముంబాయి నగరంలో పురుడు పోసుకున్నదన్నారు. మొదటి ప్రపంచ యుద్ధం జరుగుతున్న రోజులలో కార్మిక గర్జవల నుండి ఏఐటీయూసీ ఆవిర్భవించిందన్నారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని అందరికన్నా ముందే నినదించి సంఘం ఏఐటీయూసీ మాత్రమేనన్నారు. దేశ స్వాతంత్ర్య సముపార్జన కొరకు పోరు కలిపిన మొనగాడి సంఘం అన్నారు. కార్మిక హక్కుల కొరకు వారి జీవన ప్రమాణాలు మెరుగుదల కోసం అలుపెరగని పోరాటాలు చేసిందన్నారు. కార్మిక వర్గం నేడు అనుభవిస్తున్న సౌకర్యాలను, అమల్లో ఉన్న చట్టాలను ఎన్నిటినో సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రాజశేఖర్, ఆటో, హమాలీ యూనియన్ నాయకులు బడే సాహెబ్, లక్ష్మణస్వామి, వీరేష్, రామాంజనేయులు, చిన్నా, భాస్కర్, రామంజి తదితరులు పాల్గొన్నారు.

## అవ్వ తాతల ముఖంలో ఆనందమే - కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



పింఛన్ పంపిణీ కార్యక్రమంలో మండల టీడీపీ ఇన్చార్జి శ్రీకాంత్ రెడ్డి గారు... ఒకే రోజు 100% పింఛన్ పంపిణీ జరుగుతున్నందుకు హర్షం వ్యక్తం చేసి పింఛన్ దారులు ...ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అవ్వ తాతల కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటి వద్దకే పింఛన్ కార్యక్రమం 100% బోయిలకుంట్ల గ్రామంలో జరిగిందిఈ కార్యక్రమాన్ని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే శ్రీ భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు సిరివెళ్ల మండల టిడిపి ఇన్చార్జి శ్రీకాంత్ రెడ్డి గారు మరియు బోయిలకుంట్ల గ్రామ సచివాల సిబ్బంది పాల్గొని మొదటి రోజు 100% పింఛన్ పంపిణీ జరిగేలా, ఎక్కడే కానీ ఇబ్బంది జరగకుండా ఇంటి వద్దకే ప్రతి ఒక్కరికి పింఛన్ పంపిణీ జరిగేలా చూసుకున్నరు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కరీంనగర్ పట్టణం లోని వివిధ వ్యాపార సంఘాలతో

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



వ్యాపారస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ వీధి వ్యాపారస్తులు తోపుడుబండ్లకు, ఫుట్ పాత్ దుకాణాలు కు సైతం ట్రాఫిక్ సమస్య అధికంగా ఉండడం , డ్రైనేజీ సమస్య మదీనా కాంప్లెక్స్ అన్నపూర్ణ కాంప్లెక్స్ తదితర ప్రాంతాల్లో సమస్యలు పరిష్కారం చేయాలని విజ్ఞప్తి.అన్నపూర్ణ కాంప్లెక్స్ లో సౌకర్యాలు వ్యాపార కేంద్రాలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు, ట్రాఫిక్ సమస్యలు తదితర వాటిపై వ్యాపారస్తులతో చర్చించిన మంత్రి పొన్నం ప్రభాకర్.వ్యాపార సంఘాలు లేవనెత్తిన అంశాల పై సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్.వ్యాపారస్తులకు భవిష్యత్ లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్.

## ఆళ్లగడ్డలో క్రీడలను బ్రతికించండి,,,,,,,,,,

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**






ఆళ్లగడ్డలో క్రీడలను బ్రతికించండి అని ఆళ్లగడ్డ పట్టణ క్రీడాకారులు మరియు వారి తల్లిదండ్రులు కోరుకుంటున్నారు ఆళ్లగడ్డలో గత కొన్ని నెలలుగా కి KVK ఇండోర్ స్టేడియం క్రీడా మైదానంలో కోచ్ డిపి సుబ్బారాయుడు ఆధ్వర్యంలో అథ్లెటిక్స్, ఫుట్బాల్, హ్యాండ్ బాల్ , షటిల్ బ్యాట్మెంటన్ , క్రికెట్, పోటీలకు,,జిల్లాస్థాయి,, రాష్ట్రస్థాయి,, జాతీయస్థాయి,, పోటీలకు ఆళ్లగడ్డ నుండి పాల్గొనడం జరిగినది KVK ఇండోర్ స్టేడియంలో షటిల్ బ్యాట్మింటన్ ఆడుకునే కొందరు పెద్దలు క్రీడాకారులు ఆడుకునే ఫుట్ బాల్,హ్యాండ్,, అథ్లెటిక్స్, క్రికెట్, సంబంధించినటువంటి కొన్ని పరికరాలను మీరు స్టేడియంలో ఉంచుకోరాదు అని , ఆళ్లగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ , మరియు లైబ్రేరియన్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి , సి గంగన్న గారు , ఈ స్టేడియం కళాశాల మైదానంలో ఉన్నందున దీని యొక్క సర్వహక్కులు వైస్ ప్రిన్సిపాల్ అయినటువంటి నాకు ఉంటాయని , జిల్లా క్రీడల అధికారికి గానీ , కోచ్ మీకు గాని ఎటువంటి అధికారం లేదు అని బెదిరిస్తున్నారు

మరియు ఆళ్లగడ్డ ట్రెజరీ ఆఫీస్ లో పనిచేస్తున్నటువంటి ప్రవీణ్ కుమార్ గారు మేము కట్టేటువంటి ఫీజు రసీదులతో సహా ప్రతి నెల మాకు చూపించాలి అని , దీనిపై మాకు హక్కు ఉందని అంటున్నారు %ఖఎఖ% ఇండోర్ స్టేడియంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నియమ నిబంధనలకు , విరుద్ధంగా వ్యవహరిస్తూ ,,కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ గంగన్న గారు, స్టేడియంలో ఒక కూటమిని ఏర్పరచుకొని కోచ్ అయినటువంటి ( డిపి సుబ్బరాయుడు ) నాపై SC, ST, కేసులు పెడతామని C,గంగన్న గారు, ట్రెజరీ లో పనిచేసే అటువంటి ప్రవీణ్ కుమార్ గారు , 108 సంస్థలో పనిచేసేటువంట మహేష్ గారు, ప్రవీణ్ గారు, రాజేష్ గారు, ఈశ్వర్ రెడ్డి గారు, ఉదయ్ కుమార్ రెడ్డి గారు ఇరువురు కలిసి బెదిరిస్తున్నారు, ఇందుమూలంగా నేను తెలియజేయడమేమనగా వీరిపై వారి యొక్క అధికారులు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఆళ్లగడ్డ క్రీడల అభివృద్ధికి ఆటంకం కలిగించకుండా ,, క్రీడల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తారని ,, సహృదయంతో కోరుకుంటున్నాను ఆళ్లగడ్డ KVK, స్టేడియం కోచ్ డిపి సుబ్బారాయుడు,,

,,నేటి బాల్య క్రీడాకారులే,,,, రేపటి భారత క్రీడాకారులు ,,,,

# హార్ట్‌బీట్ తేడా కొడుతుందా?



క్రమరహిత హృదయ స్పందన దీన్నే అరిథ్మియా అని కూడా పిలుస్తుంటారు. గుండె చాలా వేగంగా కొట్టుకోవడం, చాలా నెమ్మదిగా లేదా క్రమరహిత నమూనాలో కొట్టుకునే స్థితిని సూచిస్తుంది. హృదయ స్పందన రేటు, లయను నియంత్రించే గుండె విద్యుత్ వ్యవస్థలో భంగం ఏర్పడినప్పుడు ఇది సంభవిస్తుంది. హార్ట్‌బీట్‌లో అప్పుడప్పుడూ తేడాలు కనిపిస్తే సాధారణ విషయమే.. ఇది అంతగా ప్రమాదం ఉండదు. హృదయ స్పందనలో తరచుగా తేడాలు గుర్తిస్తే.. . గుండె సమస్యలు, అధిక రక్తపోటు, ఒత్తిడి, స్మోకింగ్, ఆల్కహాల్, కెఫిన్ ఎక్కువగా తీసుకోవడం, డ్రగ్స్ వినియోగం, జన్యుపరమైన రుగ్మతలు, హార్మోన్ల మార్పులు వంటి కొన్ని అంశాలు క్రమరహిత గుండె లయలకు కారణాలు.











హార్ట్‌బీట్‌లో తేడాకు గల కారణాలను గుర్తిస్తే.. ఈ సమస్యను పరిష్కరించడం సాధ్యమవుతుంది. కొన్ని లైఫ్‌స్టైల్ మార్పులు.. గుండె సక్రమంగా కొట్టుకునేలా తోడ్పడతాయి. మీ హార్ట్‌బీట్‌లో తేడాలు ఉంటే..

రోజుకు కనీసం 30 నిమిషాల పాటు తక్కువ స్థాయి వ్యాయామాలు చేస్తే.. గుండె పనితీరు మెరుగుపడుతుంది. రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే.. గుండె సక్రమంగా కొట్టుకుంటుందని నిపుణులు చెబుతున్నారు. ఏరోబిక్ వ్యాయామాలు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయని అంటున్నారు. మీ డైట్‌లో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులతో కూడిన సమతుల్య ఆహారం తీసుకుంటే.. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇది క్రమరహిత హృదయ స్పందనను తగ్గిస్తుంది. పోషకాహారం మీ గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. ప్రాసెస్డ్ ఫుడ్, వేయించిన ఆహారం, జంక్ ఫుడ్ మీ గుండె ఆరోగ్యాన్ని మరింత దిగజార్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఆహారాలు.. గుండె సమస్యల ముప్పును పెంచుతాయి.

ఒత్తిడి తగ్గించుకోండి.. ఒత్తిడి కారణంగా.. గుండె లయలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. ఒత్తిడి స్థాయిలను తగ్గించుకుంటే.. గుండె సక్రమంగా కొట్టుకుంటుంది. ఒత్తిడిని తగ్గించుకోవడానికి, ధ్యానం, లోతైన శ్వాస వ్యాయామాలు, యోగా , సంగీతం వినండి, నచ్చిన వ్యక్తులతో సమయం గడపండి.

ట్రిగ్గర్స్‌కు దూరంగా ఉండండి.. కెఫిన్, నికోటిన్, ఆల్కహాల్ వంటివి క్రమరహిత హృదయ స్పందనను ట్రిగ్గర్ చేస్తాయి. ఆల్కహాల్, కెఫిన్ ఎక్కువగా తీసుకుంటే.. గుండె లయలో తేడాలు తీవ్రమవుతాయి. మీ గుండె సక్రమంగా ఉండాలంటే.. ఈ అలవాట్లకు దూరంగా ఉండండి.

బరువును కంట్రోల్‌లో ఉంచుకోండి.. బరువును కంట్రోల్‌లో ఉంచుకుంటే.. గుండెపై ఒత్తిడిని తగ్గించుకోవచ్చు, క్రమరహిత హృదయ స్పందనను నిరోధించవచ్చు. అధిక బరువు డయాబెటిస్, కొలెస్ట్రాల్, గుండె లయలో తేడాల ముప్పును పెంచుతుంది.

ప్రశాంతంగా నిద్ర పోండి.. నిద్ర లేమి గుండె లయ అసాధారణతలకు దోహదపడుతుంది. రోజూ రాత్రి 7 నుంచి 8 గంటలు ప్రశాంతంగా నిద్ర పోండి. ప్రశాంతమైన నిద్ర గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రోజంతా తగినంత మొత్తంలో నీరు తాగడం వల్ల ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుకోవచ్చు. రోజూ కనీసం 2-3 లీటర్ల నీరు తాగడానికి ట్రై చేయండి.

# జుట్టు పొడిబారిందా..



శీతాకాలం చాలామంది ఎదుర్కొనే సమస్య.. పొడిజుట్టు. చలికాలంలో ఉండే చలిగాలుల ప్రభావం మాత్రమే కాకుండా వాతావరణంలో ఉండే తేమ, పొగమంచు.. వంటి వాటి వల్ల కూడా జుట్టు పొడిబారుతుంది. దాంతో జుట్టు నిర్జీవంగా మారడం, చివర్ల చిట్లిపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. సహజసిద్ధంగానే పొడితత్వం ఉండే జుట్టు ఉన్నవారు.. మరిన్ని సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుంది. చలికాలంలో కొన్ని న్యాచురల్ ప్యాక్స్‌తో మీ జుట్టును మృదువుగా, పట్టులా ఉంచుకోవచ్చు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.



అరటిపండుతో.. మీ జుట్టు పొడిబారితే.. బాగా పండిన ఒక అరటిపండు తీసుకొని దానిని మెత్తటి పేస్ట్‌లా చేసుకోవాలి. అందులో రెండు చెంచాల ఆలివ్ ఆయిల్ వేసి బాగా కలపాలి. ఈ పేస్ట్‌ను జుట్టుకు అప్లై చేసి 20 నుంచి 30 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత షాంపూతో శుభ్రం చేసుకొని కండిషనర్ రాసుకోవాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. పట్టులాంటి జుట్టు మీ సొంతం అవుతుంది.



గుడ్డుతో.. గుడ్డులోని తెల్ల సొనకు రెండు చెంచాల చొప్పున శనగపిండి, బాదం పొడి, తగినంత గులాబీనీరు కలిపి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించి అరగంట ఆగి, గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. జుట్టు ఆరోగ్యంగా, మృదువుగా ఉంటుంది.



గుమ్మడికాయతో.. గుమ్మడికాయ మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచడానికి ఎంతగానో తోడ్పడుతుంది. గుమ్మడికాయలోని విటమిన్ ఎ, సిలతో పాటు బీటాకెరోటిన్, జింక్, పొటాషియం మీ జుట్టును హెల్తీగా ఉంచుతాయి. కొద్దిగా గుమ్మడికాయ పేస్ట్ తీసుకొని అందులో రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత తలస్నానం చేసి మంచి కండిషనర్ అప్లై చేసుకోవాలి. ఈ ప్యాక్ ద్వారా కురులు మృదువుగా, పట్టులా మారతాయి.



మెంతి ప్యాక్.. జుట్టు పొడిబారకుండా... రెండు చెంచాల మెంతిపిండికి నాలుగు చెంచాల కొబ్బరిపాలను కలిపి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని మాడుకి పట్టించి మృదువుగా మర్దనా చేయాలి. గంట తర్వాత గాఢత తక్కువున్న షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. మృదువైన జుట్టు మీ సొంతం అవుతుంది.

గంజితో.. గంజిలో బి, ఇ, సి విటమిన్లు ఉంటాయి. ఇవి వెంట్రుకలకు పోషణనిచ్చి ఆరోగ్యంగా మారుస్తాయి. గంజికి కాస్త మజ్జిగ కలిపి తలకు పట్టించి అరగంట ఆరనివ్వండి. ఆపై తక్కువ గాఢత గల షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే కుదుళ్లు బలపడతాయి. ఇందులో ఉండే అమైనో ఆమ్లాలు... జుట్టుకి పోషణ అందించి నిగారింపుతో కనిపించేలా చేస్తాయి.

# బరువు తగ్గడానికి ట్రై చేస్తున్నారా..? అయితే ఈ స్నాక్స్ ఆప్షన్స్ మీ కోసమే



మెడిటేరియన్ డైట్ పండ్లు, కూరగాయలు, చిక్కుళ్ళు, తృణధాన్యాలు, గింజలు, నట్స్ వంటి మొక్కల ఆధారిత ఆహారం తీసుకోవాలని చెబుతోంది. అదనంగా, చేపలు, పౌల్ట్రీ, పాల ఉత్పత్తులు, రెడ్‌వైన్ మితంగా తీసుకోవాలని అంటున్నారు. సంతృప్త కొవ్వులు, ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాలకు దూరంగా ఉండాలని చెబుతోంది. మెడిటేరియన్ డైట్ ఫాలో అయితే.. బరువు తగ్గడమే కాదు, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, గుండె సమస్యలు వంటి తీవ్రమైన అనారోగ్యాల ముప్పు కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. మీరు బరువు తగ్గడానికి మెడిటరేనియన్ డైట్ ఫాలో అవుతుంటే.. ఎలాంటి స్నాక్స్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.



ఆలివ్స్.. మీరు మెడిటేరియన్ డైట్ ఫాలో అవుతుంటే.. ఆలివ్స్‌ను స్నాక్స్‌గా తీసుకోవచ్చు. ఆలివ్స్‌లో ఆరోగ్యకరమైన మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి మిమ్మల్ని నిండుగా ఉంచుతాయి. ఆలివ్స్‌లో గుండె ఆరోగ్యానికి తోడ్పడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి.



గ్రీక్ యోగర్ట్.. గ్రీక్ యోగర్ట్‌లో ప్రొటీన్, కాల్షియం అధికంగా ఉంటాయి. ఈ పోషకాలు మీ కడుపును నిండుగా ఉంచుతాయి, అతిగా తినకుండా నిరోధిస్తాయి. తద్వారా మీ బరువు కంట్రోల్‌లో ఉంటుంది. గ్రీక్ యోగర్ట్‌లో కాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను బలంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే, లో ఫ్యాట్ గ్రీక్ యోగర్ట్ తీసుకోండి. దాని రుచి, పోషకాలను రెట్టింపు చేయడానికి పండ్లు, నట్స్ యాడ్ చేసుకోండి.



హమ్మస్.. బాదం, వాల్‌నట్‌లు, పిస్తాలు హెల్తీ స్నాక్స్‌కు బెస్ట్ ఆప్షన్స్. వీటిలో గుండె ఆరోగ్యానికి మేలు చేసే కొవ్వులు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. నట్స్ మీరు బరువు తగ్గడానికీ తోడ్పడతాయి. అయితే, నట్స్‌లో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. ఇవి మితంగా తీసుకోవడమే మేలు.



మెడిటరేనియన్ డైట్ యాపిల్స్, నారింజ, బెర్రీలు, ద్రాక్ష వంటి పండ్లు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఫైబర్, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. మీరు స్నాక్స్‌గా తాజా పండ్లను తీసుకోండి. డార్క్ చాక్లెట్.. డార్క్ చాక్లెట్‌లో 70% కోకో కంటెంట్ ఉంటుంది. ఇది బెస్ట్ స్నాక్ అని చెప్పొచ్చు. డార్క్ చాక్లెట్‌లో అధికంగా ఉండే.. యాంటాఆక్సిడెంట్లు గుండె, హృదయనాళ ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

# క్రిస్మస్‌కి ఈ స్వీట్స్ చేస్తే ఇంటిల్లిపాది ఎంజాయ్ చేస్తారు..



క్రిస్మస్ వేడుకలకి నెల రోజుల ముందు స్వీట్స్ చేసుకుంటారు. క్రిస్మస్ కోసం ఇంట్లో ఎన్నో స్వీట్స్ తయారు చేస్తారు. మరికొందరు బయటి నుంచి తెచ్చుకుంటున్నారు. క్రిస్మస్ సందర్భంగా ఇలాంటి కేక్స్‌ని ఇష్టంగా తింటారు. మరి అలాంటి కేక్స్‌ని ఇంట్లోనే ఎలా తయారు చేయాలో చూద్దాం.

గులాబీ రేకులు.. వీటిని ఎక్కువగా కేరళలో చేస్తారు. అయితే, మన దగ్గర కూడా వీటిని చాలా మంది ఇష్టంగా చేసుకుని తింటారు. పిండి, చక్కెర, గుడ్లు, కొబ్బరిపాలతో తయారు చేసి నూనెలో డీప్ ఫ్రై చేస్తారు. ఇవి చూడ్డానికి పూరేకుల్లా ఉంటాయి. కాబట్టి, వీటికి ఈ పేరు వచ్చింది.





కజ్జికాయలు.. చూడగానే చాలా మందికి నోరూరుతుంటుంది. ఇవి కూడా క్రిస్మస్ స్వీట్స్‌ల్లో ఒకటి. వీటిని చక్కగా కొబ్బరి, జీడిపప్పు, సెమోలినా, ఎండుద్రాక్షలతో చేస్తారు. బయట క్రిస్పీగా లోపల టేస్టీగా భలే ఉంటాయి. వీటిని హ్యాపీగా తినొచ్చు. వీటిని కర్ణాటక కుస్వార్, గోవాలోని కన్సోడాల్లో ఎక్కువగా చేసుకుని తింటారు.



గవ్వలు.. వీటిని కూడా మంది చేస్తారు. చక్కని స్నాక్స్ అని చెప్పొచ్చు. ఇవి పిల్లలు ఎక్కువగా తింటారు. పిండిని ముద్దని సముద్రపు గవ్వల్లా వీటిని చేసి పాకంలో వేస్తారు. వీటితో కావాలంటే కారం గవ్వలు కూడా చేయొచ్చు. వీటిని ఎక్కువగా గోవా, మహారాష్ట్రలో చేస్తారు.



ప్లమ్ కేక్.. క్రిస్మస్ కేక్స్ అనగానే ప్లమ్ కేక్ చాలా స్పెషల్. ఇది డ్రై ఫ్రూట్స్, నట్స్‌ని ఆల్కహాల్‌లో నానబెట్టిన దానిలో పిండి కలిపి చేస్తారు. ఇది ఎంతో టేస్టీగా ఉంటుంది. ఇది ఇంట్లోనే చేసుకోవచ్చు. లేదా బేకరీల్లో నుంచి తెచ్చుకుని చేయొచ్చు.

# నగలని ఇలా క్లీన్ చేస్తే కొత్తవాటిలా మెరుస్తాయి..













మనం నగల్ని ఎక్కువగా వాడితే త్వరగా మురికి పట్టి చూడ్డానికి పాతవాటిలా కనిపిస్తాయి. అలా కాకుండా ఉండాలంటే వాటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తుండాలి. మరి అలా క్లీన్ చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా కూడా నగల్ని కొత్తవాటిలా మెరిసేలా చేస్తాయి. అందుకే బేకింగ్ సోడాలో నీరు కలిపి పేస్టులా చేయండి. ఆ పేస్టుని బ్రష్ సాయంతో నగలపై అప్లై చేయండి. తర్వాత బ్రష్‌తో రుద్దండి. దీనిని నీటితో క్లీన్ చేయండి. అంతే నగలు కొత్తవాటిలా మెరుస్తాయి. అదే విధంగా కొద్దిగా వేడినీటిలో నగలని నానబెట్టండి. కొద్దిసేపు అలానే ఉంచి తర్వాత మెత్తని బ్రష్‌తో సబ్బు వేసి రుద్దండి. దీని వల్ల నగలు కల్‌న్ అవుతాయి.

యాంటీ బ్యాక్టీరియల్ క్లీనర్స్.. మన ఇంట్లో కొన్నింటిని క్లీన్ చేసేందుకు క్లీనింగ్ లోషన్స్ ఉంటాయి. వీటిని కొద్దిగా నీటిలో వేసి నగల్ని నానబెట్టి తర్వాత చక్కగా క్లీన్ చేయండి. దీని వల్ల ఆభరణాలు మెరుస్తాయి..చింతపండు రసం.. రంగు మారిన ఆభరణాలను తెల్లగా మెరిపించాలంటే చింతపండు హెల్ప్ చేస్తుంది.

# మందార... షుగర్ కంట్రోల్ అవుతుందట..





మందారపువ్వులో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. జుట్టు కోసం మందార నూనెని వాడుతున్నారు. దీనిని వాడడం వల్ల జుట్టు ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని వాడడం వల్ల ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద డాక్టర్ దీక్షా భావ్‌సర్ అంటున్నారు. మందారపువ్వు టీ తాగడం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయో తెలుసుకోండి. ఈ మందారపువ్వుని వాడడం వల్ల షుగర్, ఆందళన, తలనొప్పి, కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేయడం, హార్మోన్ల సమస్యలు, హైబీపి, స్కిన్ ప్రాబ్లమ్స్‌ని దూరం చేస్తుంది.





మందారపువ్వుల్లో ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి బాడీలోని కఫ, పిత్త దోషాన్ని బ్యాలెన్స్ చేస్తాయి. మందార పువ్వు మీ మనస్సుని ప్రశాంత పరుస్తుంది. మీ మనస్సుని తేలిగ్గా చేస్తుంది. మందారపువ్వుల్లో ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి బాడీలోని కఫ, పిత్త దోషాన్ని బ్యాలెన్స్ చేస్తాయి. మందార పువ్వు మీ మనస్సుని ప్రశాంత పరుస్తుంది. మీ మనస్సుని తేలిగ్గా చేస్తుంది. మందారలోని ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి మైగ్రేన్, మొటిమలు, చిగుళ్ళ సమస్యల్ని తగ్గిస్తుంది.



# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఎన్యుమరెటర్ బ్లాకులను ఏర్పాటు చేసుకొని కుటుంబ జాబితాను పకడ్బందీగా సిద్ధం చేయాలి

**ఉదయం న్యూస్ వనపర్తి**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఎన్యుమరెటర్ బ్లాకులను ఏర్పాటు చేసుకొని కుటుంబ జాబితాను పకడ్బందీగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శు క్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని తహాశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, గణాంక అధికారులతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వివరిస్తూ నవంబర్ 6 నుండి ప్రారంభమయ్యే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తు ప్రణాళికలు పకడ్బందీగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. 2011 జనాభా లెక్కల సమయంలో రూపొందించిన ఎన్యూమరేటర్ బ్లాక్ ల ఆధారంగా ప్రస్తుతం పెరిగిన కుటుంబాలతో కొత్త ఎన్యూమరెటర్ బ్లాక్ లను సిద్ధం చేసుకొని అందుకు అనుగుణంగా ఒక నిర్దిష్ట మ్యాప్ తయారు చేసుకోవాలని సూచించారు. ఈ రోజు మధ్యాహ్నం వరకు ఎన్యుమరేటర్ బ్లాక్ లు సిద్ధం చేసుకొని అందులో ఉన్న కుటుంబాల జాబితా తయారు చేసుకోవాలని సూచించారు . నవంబర్ 4 లోపు కుటుంబాల జాబితా సిద్ధం చేసుకోవాలని సూచించారు.

ప్రతి కొత్త ఎన్యూమరేటర్ బ్లాక్ కు ఒక ఏన్యూమారెటర్ ను ఎంపిక చేసి జాబితా పంపాలని ఆదేశించారు. స ర్వేకు అవసరమైన అన్ని మెటెరిలియల్ క్షేత్రస్థాయికి పంపించడం జరిగిందన్నారు. నేటి నుండి కుటుంబాల జాబితా రూపొందించాలని సూచించారు. సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎన్యుమరెటర్ల పనితీరును పర్యవేక్షిస్తూ అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవిన్యూ జి వెంకటేశ్వర్లు, సిపిఓ భూపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, ఎమ్మార్వోలు ఎంపీడీవోలు, గణాంక అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ కాశీ పరమేశ్వర దేవాలయం సిసి రోడ్డు ప్రారంభోత్సవం

**పత్తికొండనూర్:(ఉదయం న్యూస్)**

పత్తికొండ పట్టణంలో స్థానిక బండి గేరి కమ్యూనిస్టు కొట్టాల సమీపంలో ఉన్న పార్వతి కొండలో వెలసిన శ్రీ కాశీ పరమేశ్వరుని ఆలయం సిసి రోడ్డును శుక్రవారం పత్తికొండ మాజీ ఎంపీపీ ఎస్ నాగరత్నమ్మ, కేడీసీసీ బ్యాంకు జిల్లా మాజీ వైస్ చైర్మన్ ఎస్ రామచంద్ర రెడ్డి, గ్రామపంచాయతీ సర్పంచ్ కొమ్ముదీపిక ఉప సర్పంచ్ పల్లె కళావతి వార్డు నెంబర్ పాల్ భాష రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి- జె బి వై ఎఫ్



**పత్తికొండ నూర్ (ఉదయం న్యూస్)**

పత్తికొండ రెవెన్యూ డివిజన్ అధికారి కి జై భీమ్ యూవతా ఫౌండేషన్ అధ్యక్షులు ఆవుల సోమన్న ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో ప్రవేట్ అండ్ కార్పొరేట్ పాఠశాలలో అలాగే కాలేజీల లో అధిక ఫీజులను దోపిడీలు అరికట్టాలి అని వారన్నారు అలాగే పాఠశాలల్లో వివిధ సిలబస్ల పేరుతో అధిక ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల యొక్క రక్తాన్ని పీలుస్తూ వాళ్ళ యొక్క జీవితాలతో చెలగాటమాడుతున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలనీ వారు అన్నాను . లేనిపక్షంలో ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో జై భీమ్ యువత ఫౌండేషన్ నాయకులు.రాజు, రవి, సోము. హేమంత్ . లక్ష్మన్న. తదితరులు పాల్గొన్నారు

## భూ సమస్యలు పరిష్కరించేందుకే గ్రామ సభ

**రుద్రవరం, ఉదయం న్యూస్**



భూ సమస్యలు పరిష్కరించేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహాశీల్దార్ మల్లికార్జున రావు తెలిపారు. మండల పరిధిలోని వెలగలపల్లె గ్రామంలో శు క్రవారం గ్రామసభ నిర్వహించారు. భూ సమస్యల పరిష్కారం కొరకు రైతులు దరఖాస్తులు అందజేశారని వాటిని త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తహాశీల్దార్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కొరకు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, గతంలో జరిగిన పొరపాటున అధిగమించి సమస్యలు లేకుండా పరిష్కరించడం జరుగుతుందని రైతులు కూడా సహకరించాల్సి ఉందని తహాశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రమణ, రెవెన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉచిత దీపం పథకం న్ని ప్రారంభించిన డోన్ యం యల్ ఏ కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి





**డోన్ ఉత్తేజిత ప్రతినిధి**



:ఘనంగా ఉచిత దీపం (మూడు సిలెండర్)పథకం న్ని డోన్ యం యల్ ఏ కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి పచ్చ జెండా ను ప్రారంభం చేశారు, స్థానిక చాందిని ఫంక్షన్ హాల్ లో శుక్రవారం మధ్యాహ్నం తహసీల్దార్ నాగమణి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ముఖ్య అతిథి గా డోన్ యం యల్ ఏ కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి హాజరై దీపం పథకంన్ని (మూడు సీలెండర్ )ప్రారంభం చేశారు,యం యల్ ఏ మాట్లాడుతూ యన్ డి ఏ ప్రభుత్వం ప్రతిష్టంకంగా చేపట్టిన ఈ పథకం పేద ప్రజల అందరికి అందజేయడం అనేది ముఖ్య మంత్రి చంద్రబాబు లక్ష్యం అనీ అన్నారు, అందుకని సూపర్ సిక్స్ లో ఇది ఒకటి అనీ, త్వరగా మిగతా డిసెంబర్ నెల లోపల మొదలు అవుతాయి, (మహిళాలకు ఉచిత బస్సు,)అన్నారు, ఈ కార్యక్రమం లో ఏ యస్ ఓ, టీడీపీ నాయకులు లక్ష్మి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ హరి కిషన్, విజయ్ గ్యాస్ విజయ్ కుమార్, వలసల రామకృష్ణ, కేశవయ్య గౌడ్,బీజేపీ నాయకులు వడ్డే మహారాజ్, శేషఫణి గౌడ్, విజయ్ భట్, తదితరులు పాల్గొన్నారు

# జుట్టు పొడిబారిందా..

శీతాకాలం చాలామంది ఎదుర్కొనే సమస్య.. పొడిజుట్టు. చలికాలంలో ఉండే చలిగాలుల ప్రభావం మాత్రమే కాకుండా వాతావరణంలో ఉండే తేమ, పొగమంచు.. వంటి వాటి వల్ల కూడా జుట్టు పొడిబారుతుంది. దాంతో జుట్టు నిర్జీవంగా మారడం, చివర్ల చిట్లిపోవడం వంటి సమస్యలు ఎదురువుతాయి. సహజసిద్ధంగానే పొడితత్వం ఉండే జుట్టు ఉన్నవారు.. మరిన్ని సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుంది. చలికాలంలో కొన్ని న్యాచురల్ ప్యాక్స్‌తో మీ జుట్టును మృదువుగా, పట్టులా ఉంచుకోవచ్చు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

అరటిపండుతో.. మీ జుట్టు పొడిబారితే.. బాగా పండిన ఒక అరటిపండు తీసుకొని దానిని మెత్తటి పేస్ట్‌లా చేసుకోవాలి. అందులో రెండు చెంచాల ఆలివ్ ఆయిల్ వేసి బాగా కలపాలి. ఈ పేస్ట్‌ను జుట్టుకు అప్లై చేసి 20 నుంచి 30 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత షాంపూతో శుభ్రం చేసుకొని కండిషనర్ రాసుకోవాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. పట్టులాంటి జుట్టు మీ సొంతం అవుతుంది.

గుడ్డుతో.. గుడ్డులోని తెల్ల సొనకు రెండు చెంచాల చొప్పున శనగపిండి, బాదం పొడి, తగినంత గులాబీనీరు కలిపి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించి అరగంట ఆగి, గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. జుట్టు ఆరోగ్యంగా, మృదువుగా ఉంటుంది.

గుమ్మడికాయతో.. గుమ్మడికాయ మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచడానికి ఎంతగానో తోడ్పడుతుంది. గుమ్మడికాయలోని విటమిన్ ఎ, సిలతో పాటు బీటాకెరోటిన్, జింక్, పొటాషియం మీ జుట్టును హెల్తీగా ఉంచుతాయి. కొద్దిగా గుమ్మడికాయ పేస్ట్ తీసుకొని అందులో రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత తలస్నానం చేసి మంచి కండిషనర్ అప్లై చేసుకోవాలి. ఈ ప్యాక్ ద్వారా కురులు మృదువుగా, పట్టులా మారతాయి.

మెంతి ప్యాక్.. జుట్టు పొడిబారకుండా... రెండు చెంచాల మెంతిపిండికి నాలుగు చెంచాల కొబ్బరిపాలను కలిపి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని మాడుకి పట్టించి మృదువుగా మర్దనా చేయాలి. గంట తర్వాత గాఢత తక్కువున్న షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. మృదువైన జుట్టు మీ సొంతం అవుతుంది.

గంజితో.. గంజిలో బి, ఇ, సి విటమిన్లు ఉంటాయి. ఇవి వెంట్రుకలకు పోషణనిచ్చి ఆరోగ్యంగా మారుస్తాయి. గంజికి కాస్త మజ్జిగ కలిపి తలకు పట్టించి అరగంట ఆరనివ్వండి. ఆపై తక్కువ గాఢత గల షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే కుదుళ్లు బలపడతాయి. ఇందులో ఉండే అమైనో ఆమ్లాలు... జుట్టుకి పోషణ

# నగలని ఇలా క్లీన్ చేస్తే కొత్తవాటిలా మెరుస్తాయి..

మనం నగల్ని ఎక్కువగా వాడితే త్వరగా మురికి పట్టి చూడ్డానికి పాతవాటిలా కనిపిస్తాయి. అలా కాకుండా ఉండాలంటే వాటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తుండాలి. మరి అలా క్లీన్ చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా కూడా నగల్ని కొత్తవాటిలా మెరిసేలా చేస్తాయి. అందుకే బేకింగ్ సోడాలో నీరు కలిపి పేస్టులా చేయండి. ఆ పేస్టుని బ్రష్ సాయంతో నగలపై అప్లై చేయండి. తర్వాత బ్రష్‌తో రుద్దండి. దీనిని నీటితో క్లీన్ చేయండి. అంతే నగలు కొత్తవాటిలా మెరుస్తాయి. అదే విధంగా కొద్దిగా వేడినీటిలో నగలని నానబెట్టండి. కొద్దిసేపు అలానే ఉంచి తర్వాత మెత్తని బ్రష్‌తో సబ్బు వేసి రుద్దండి. దీని వల్ల నగలు కల్‌నే అవుతాయి.

యాంటీ బ్యాక్టీరియల్ క్లీనర్స్.. మన ఇంట్లో కొన్నింటిని క్లీన్ చేసేందుకు క్లీనింగ్ లోషన్స్ ఉంటాయి. వీటిని కొద్దిగా నీటిలో వేసి నగల్ని నానబెట్టి తర్వాత చక్కగా క్లీన్ చేయండి. దీని వల్ల ఆభరణాలు మెరుస్తాయి..చింతపండు రసం.. రంగు మారిన ఆభరణాలను తెల్లగా మెరిపించాలంటే చింతపండు హెల్ప్ చేస్తుంది.

# సత్కరిస్తున్న స్వర్ణ శిల్పులు వేడుకగా కాళిమాత పూజ



**ఉదయం న్యూస్, తాడేపల్లిగూడెం, నవంబర్ 1,**

తాడేపల్లిగూడెంలోని బెంగాళి స్వర్ణ శిల్పులు దిపావళి సందర్భంగా కాలిమాత ఉత్సవం గురువారం వేడుకగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. స్వర్ణ శిల్పులు తమ ఇలవేల్పు కాళీమాతకు ప్రత్యేకంగా తమ మత ఆచారంలో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని పట్టణ సీఐ సుబ్రహ్మణ్యం దం పతులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బెంగాళి స్వర్ణ శిల్పులు పాల్గొన్నారు.